


సుఫల

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం, 28 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 10+16 సంపుటి : 05 సంచిక : 291 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## జర జాగ్రత్త..!!

నేటి నుంచి దంచి కొట్టనున్న ఎండలు..!



2లో




## పథకాల అమలులో వెనుకడుగు వేయం

- దేశంలోనే రోల్ మోడల్‌గా తెలంగాణ: సీఎం
- పేదల ఇండ్లలో వెలుగులు నింపుతున్నం
- గృహజ్యోతి, రూ.500 కే గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- 200 లోపు యూనిట్లు వాడితే జీరో బిల్: డిప్యూటీ సీఎం
- గ్యాస్ సిలిండర్ పథకంలో 40 లక్షల మందికి లబ్ధి మిస్సయిన వారినీ యాడ్ చేస్తం: మంత్రి ఉత్తమ్

2లో

# మాట తప్పం..

ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ మాట ఇస్తే తప్పరని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తుక్కుగూడ సభలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీల్లో నాలుగింటిని ఈరోజుతో అమలు చేశామని అన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా పేదల ఇండ్లలో వెలుగులు నింపుతున్నామని అన్నారు. 200 లోపు యూనిట్లు కరెంటు వాడే వారందరికీ జీరో బిల్లు వస్తుందని చెప్పారు. అర్హులైన లబ్దిదారులందరికీ రూ.500 కే గ్యాస్ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. ఈ కార్యక్రమం చేవెళ్లలో ప్రారంభించుకోవాల్సి ఉందని, మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అడ్డంకిగా వచ్చిందని అన్నారు. అందుకే ప్రియాంక గాంధీ ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని చెప్పారు.దేశంలో మొట్టమొదటి సారిగా దీపం పథకం ద్వారా గ్రామీణులకు సిలిండర్లు అందించిన ఘనత కాంగ్రెస్ నేతృత్వంలోనే యూపీఏ ప్ర భుత్వానికే దక్కిందని అన్నారు. తర్వాత అధి కారంలోకి వచ్చిన ప్రధాని మోదీ రూ.400 ఉన్న సిలిండర్ ధరను రూ.1200 వరకు తీసుకెళ్లారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ, గత సీఎం కేసీఆర్ గానీ ప్రజలపై భారం తగ్గించే ప్రయత్నం చేయలేదని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థిక సంక్షోభం ఎదు ర్కొంటున్నా ఖర్చులను నియంత్రించుకొని పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. 'తండ్రీ కొడుకులు, మామా అల్లుండ్లు కూడా ఈ పథకం అమలు కాకుంటే బాగుండు అని అనుకుంటున్నరు.. పిల్లిశాపనార్థాలకు ఉట్లు తెగిపడవు.' అని పరోక్షంగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను ఉద్దేశించి అన్నారు. తాము ఇచ్చిన మాటకు కట్టుబడి గ్యారెంటీలను అమలు చేస్తున్నామని చెప్పారు.

హైదరాబాద్‌ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)

### పేపర్ లీక్‌ల పునరావృతం...

# చరిత్ర క్షమించదు

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,(అక్షరం న్యూస్): పేపర్ లీక్‌లు పునరావృతం అవుతుండటంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మోదీ సర్కార్‌పై మంగళవారంనాడు నిప్పులు చెరిగారు. దేశ భవిష్యత్తుకు శత్రువుగా మారుతోందంటూ కేంద్రంపై విమర్శలు చేశారు. ఉద్యోగాలు సృష్టించే సంస్థలను తమ మిత్రులకు అమ్ముకుంటున్నారని సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ఎక్స్'లో ఆరోపించారు. "దేశ భవిష్యత్తుకు మోదీ ప్రభుత్వం శత్రువుగా మారుతోంది. ఒకచోట విద్యార్థులు రిక్రూట్‌మెంట్‌పై ఆతృతతో ఉన్నారు. మరోచోట పేపర్ లీక్‌లతో నిస్పృహకు గురవుతున్నారు. ఇంకోచోట విద్యార్థులు అపాయింట్‌మెట్ల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. మరో చోట గొంతెత్తినందుకు లాఠీ దెబ్బలు చవిచూస్తున్నారు" అని రాహుల్ ట్వీట్ చేశారు. బీజేపీ ప్రభుత్వం కనీసం ఒక్క పరీక్ష కూడా సజావుగా నిర్వహించడంలో విఫలమైందని, ఆర్‌ఓ-ఏఆర్‌ఓ నుంచి పోలీస్ రిక్రూట్ మెంట్ వరకూ, రైల్వేల నుంచి ఆర్మీ వరకూ యువతపై ఆగ్రహం వెళ్లగక్కుతోందన్నారు. ఉద్యోగాలు సృష్టించే సంస్థలను తమ మిత్రులకు అమ్ముకోవడం, యువకులను కాంట్రాక్టు కార్మికులు మార్చడం మోదీ విధానంగా మారిందని, వంచనకు పాల్పడటమే మోదీ విధానమని రాహుల్ తప్పుపట్టారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కలలకు మోదీ ప్రభుత్వం ఒక గ్రహణంలా మారిందని, ఈ నేరానికి చరిత్ర ఎప్పటికీ మోదీని క్షమించదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### పేపర్ లీక్‌తో యూపీ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్ష రద్దు

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఫిబ్రవరి 17, 18 తేదీల్లో నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామినేషన్‌ను 24వ తేదీన రద్దు చేసింది. పేపర్ లీక్ కారణంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఉత్తరప్రదేశ్ పోలీస్ రిక్రూట్‌మెంట్ అండ్ ప్రమోషన్ బోర్డు ఈ పరీక్షలను నిర్వహించింది. దీనికి ముందు కూడా రాజస్థాన్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్, హర్యానాలో గ్రూప్-డి పోస్టులకు కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీఈటీ), గుజరాత్‌లో జూనియర్ క్లర్క్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్, బీహార్‌లో కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్‌లు పేపర్ లీక్‌ల కారణంగా రద్దయ్యారు.

## 300 ఎకరాల్లో జీనోమ్ వ్యాలీ ఫేజ్-2

బయో ఏసియా సదస్సులో రేవంత్ రెడ్డి



2లో

హైదరాబాద్ ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్): త్వరలోనే హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ రెండో ఫేజ్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైటెక్స్‌లో హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ బయో ఏషియా 2024 సదస్సును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ ఏడాది జీనోమ్ వ్యాలీ ఎక్సెలెన్స్ 2024 అవార్డుకు ఎంపికైన నోబెల్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ గ్రెగ్ ఎల్.సెమెంజాను సీఎం అభినందించారు.

## రాష్ట్రంలో మరో ముగ్గురు ఐపీఎస్‌ల బదిలీ




హైదరాబాద్ ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్): రాష్ట్రంలో ఐపీఎస్ అధికారుల బదిలీలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మరో ముగ్గురు ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. మల్టీజోన్-1 ఐజీగా రంగనాథ్, టీఎస్ న్యాబ్ ఎస్పీగా శరత్ చంద్ర పవార్, ఆర్గనైజేషన్స్ ఐజీగా విశ్వప్రసాద్ నియామకం అయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### ధరణిపై త్వరలో

# శ్వేత పత్రం

మంత్రి పొంగులేటి



హైదరాబాద్ ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్): ధరణిపై త్వరలో శ్వేత పత్రం దిశగా ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. అక్రమాలను నిగ్గుతేల్చడంతోపాటు, గత పెద్దల భూ అక్రమాలను వెలుగులోకి తేవాలని భావిస్తోంది. ఈ క్రమంలో యావత్ ధరణి ప్రాజెక్టు లీలలపై ప్రభుత్వం పకడ్బంధీగా ముందుకు వెళుతోంది. పెద్దలు, ఐఏఎస్లు, ఐపీఎస్‌లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార పార్టీ నేతల భూ మేత బండారాన్ని బైటపెట్టనున్నట్లు ప్రకటించింది. ఇరిగేషన్, ఆర్థిక, విద్యుత్ శాఖలపై విడుదల చేసినట్టుగానే త్వరలో ధరణిపై కూడా శ్వేత పత్రం విడుదల చేయబోతున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ధరణి పోర్టల్ ను పుర్తిగా ప్రక్షాళన చేస్తామని, ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మార్చి 1 నుంచి 7వ తేది వరకు సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఎంతో గొప్పగా చెప్పుతున్న ధరణి పోర్టల్‌లో రైతులు, రైతు కూలీలకు ఉన్న ఐదు గుంటలు, పది గుంటలు భూమి కూడా సమస్యలలోకి నెట్టబడిందన్నారు. ఆలోచన రహితంగా ధరణి ఏర్పాటు చేశారని విమర్శించారు. ప్రభుత్వ భూములను వారి సొంత భూములుగా మార్చుకోవడానికే కుట్రపూరితంగా ధరణిని ప్రవేశపెట్టారని విమర్శించారు.ధరణికి సంబంధించి గత ప్రభుత్వ పెద్దలు ఎన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేసారో, ఎన్ని లక్షల కోట్ల ప్రజల సొత్తును కొల్లగొట్టారో త్వరలో ప్రజలముందు పెట్టబోతున్నామని తెలిపారు. భూరికార్డులకు శరాఘాతంగా పరిణమించిన ధరణి పోర్టల్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయబోతున్నామని తెలిపారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగం యురీనివర్సిటీలో "తెలంగాణ పునర్నిర్మాణం" పై నిర్వహించిన సెమినార్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూశాఖ, ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన 2.45 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి పరిష్కారానికి మార్చి 1 నుండి 7వరకు ఎమార్వో స్థాయిలో సదస్సులు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. నీళ్ళు, నిధులు, నియామకాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కే.సి.ఆర్. పాలనలో తీరని నష్టం జరిగిందని ఆందోళన వ్యక్తం చేసారు. ముఖ్యంగా ఉద్యోగ నియామకాల విషయంలో అశ్రద్ధ వహించారని, చిత్తశుద్ధిగా వ్యవహరించలేదని, నిరుద్యోగ కుటు-ంబాలతో చెలగాటం ఆడారని విమర్శించారు. నిరుద్యోగ యువతి ప్రవళిక ఆత్మహత్య చేసుకుంటే, ఒక క్యాబినెట్ మంత్రి అవహేళనగా మాట్లాడారు. అప్పటి ప్రభుత్వ విధానాలతో స్వార్థంకోసం టీఎస్పీఎస్సి పేపర్ లీకేజీలతో నిరుద్యోగ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయని అన్నారు.

### ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ

ఏడాదిలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను, భర్తీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని ఏడాదిలోపే అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే 23వేల ఉద్యోగాలను భర్తీ చేసామని, మార్చి 2వ తేదిన వివిధ విభాగాలకు సంబంధించి ఆరువేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయబోతున్నామని ప్రకటించారు. త్వరలో మెగా డీఎస్సీని కూడా ప్రకటించబోతున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానం మేరకు టీఎస్పీఎస్సీ ప్రక్షాళన చేసామని, అనుభవమైన నిజాయితీ గల అధికారులను నియమించామన్నారు. నీటి పారుదల అంశంలో ఆంధ్రప్రదేశ్‌కు మంచి జరిగేల నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ పెద్దలు 80వేల పుస్తకాలు చదివానని, తానే ఇంజనీర్‌ను, తానే తాపీ మేస్త్రీ, తానే ఒక డిజైనర్‌ను అంటూ ప్రపంచ అద్భుతం కాళేశ్వరం ప్రాజెక్టును వేగంగా నిర్మించానని ప్రచారం చేసుకున్న ఆ పెద్దమనిషి ఇప్పుడు కాళేశ్వరం పరిస్థితి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. లక్ష కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ప్రపంచ అద్భుతం నేడు కుప్పకూలిపోతుందని ఆందోళన వ్యక్తం చేసారు. గత ప్రభుత్వ అవినీతికి కాళేశ్వరం ఒక నిదర్శనం అన్నారు. ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రారంభించిన జలయజ్ఞంలో భాగంగా గోదావరి, కృష్ణా నదులమీద

..మిగతా 2లో

# నిమిషం లేటైనా నో ఎంట్రీ

### నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- ఉదయం 8:45 గంటల కల్లా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి
- హాజరుకానున్న 9.80 లక్షల మంది విద్యార్థులు
- సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లపై ఆంక్షలు
- లీకేజీలు, కాపీయింగ్ నేపథ్యంలో అదనపు భద్రత



2లో

# మాట తప్పం..

(మొదటి పేజీ తరువాయి)

మిస్సయిన వాళ్లనూ యాడ్ చేస్తం : ఉత్తమ్ కుమార్ రెడ్డి

రూ.500 కే సిలిండర్ పథకానికి అర్హత కలిగి ఉండి ఎవరి పేర్లయినా మిస్సయినా ఇస్తామని పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఎవరి పేర్లయినా మిస్సయితే తగిన పత్రాలను అధికారులకు చూపి లబ్ధి పొందాలని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు ప్రాసెస్ చేసి తెల్లకార్డున్న వారందరికీ, మూడేండ్ల యావరేజీ ప్రాతిపదికన రూ.500 కే సిలిండర్ ఇస్తామని చెప్పారు. 40 లక్షల కుటుంబాలకు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. సబ్సిడీకి అవసరమైన పేమెంట్ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ కంపెనీలకు ఇచ్చి.. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ ద్వారా ఖాతాల్లో వేస్తాం.. ముందు ముందు రూ. 500 ఏజెన్సీకి ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెట్టాం.. త్వరలోనే తీసుకొస్తం..' అని చెప్పారు.

**200 యూనిట్ల వరకు జీరో బిల్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

'200 యూనిట్ల వరకు ఎవరైతే కరెంటు వాడుతారో వారందరికీ ఫ్రీ కరెంటు ఇస్తం.. ఎలాంటి ఆంక్షలు విధించడం లేదు. ఇంటింటికీ జీరో బిల్లు వస్తది.. అర్హత కలిగిన వారెవరైనా సరే.' అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మంగళవారం రెండు పథకాలు ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రెండు ప్రారంభించామని గుర్తు చేశారు. అలవి కాని హామీలంటూ తాము అధి కారంలోకి




వచ్చిన మరుసటి రోజు నుంచి బీఆర్ఎస్ లీడర్లు ప్రచారం మొదలు పెట్టారన్నారు. అనేక ఆర్థిక ఇబ్బందులు అధిగమించి గాడిన పెట్టే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన దుబారా ఖర్చులు తగ్గించి పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

# జర జాగ్రత్త..!!

**హైదరాబాద్ ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్):** తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. బుధవారం నుంచి క్రమక్రమంగా పగటి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో రేపట్నుంచి ఎండలు మరింత దంచికొట్టే అవకాశం ఉంది. సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. మార్చి రెండో వారం నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉంది. మార్చి రెండో వారంలో ఒక వైపు అధిక ఉష్ణోగ్రతలు, మరో వైపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# గగన్‌యాన్ వ్యోమగాములు వీళ్లే..

**- ఆ నలుగుర్ని పరిచయం చేసిన ప్రధాని మోదీ**



తిరువనంతపురం: ఇస్రో తన గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం వ్యోమగాముల )కు శిక్షణ ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ ప్రతిష్టాతక మిషన్‌కు ఎంపికైన వ్యోమగాములను ఇవాళ ప్రధాని మోదీ దేశానికి పరిచయం చేశారు. ఇస్రో కీర్తిని చాటే ఆ నలుగురి పేర్లను ఆయన ఇవాళ ప్రకటించారు. కేరళలోని తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో గగన్‌యాన్ మానవ యాత్రకు ఎంపికైన వ్యోమగాముల వివరాలను వెల్లడించారు.

గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణ నాయర్, గ్రూప్ కెప్టెన్ అజిత్ కృష్ణనన్, గ్రూప్ కెప్టెన్ అంగద్ ప్రతాప్, వింగ్ కమాండర్ శుభాన్ష్ శుక్ల పేర్లను ప్రధాని మోదీ ప్రకటించారు. ఆ నలుగురికీ ఆయన ఆస్ట్రోనాట్ వింగ్స్‌ను అందజేశారు. తిరువనంతపురంలో ఉన్న విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆ నలుగురికీ వింగ్స్ బ్యాడీలను ప్రజెంట్ చేశారు.

# ధరణిపై త్వరలో శ్వేత పత్రం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టిన ప్రాజెక్టులను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రీ-డిజైన్ పేరుతో దోచుకుని ధనిక రాష్ట్రాన్ని, రూ. 7లక్షల కోట్ల అప్పులోకి నెట్టారని, ప్రతి తెలంగాణ బిడ్డపైన అప్పుల భారాన్ని మోపిన ప్రభుద్దులు గత ప్రభుత్వ పెద్దలని దుయ్యబట్టారు.

**త్వరలో మరో రెండు గ్యారంటీలు..**

%గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను ఒక్కొక్కటి సరిచేసుకుంటూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దాలను అమలు చేస్తున్నామని అధికారంలో వచ్చిన రెండు రోజుల్లోనే, రెండు గ్యారంటీలను అమలు చేసామని ఈ నెల 27న మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తున్నామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. యూనివర్సిటీలలో ఖాళీలను సైతం భర్తీ చేస్తామని, ఉస్మానియా యూనివర్సిటీ సమస్యలను త్వరలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చి అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాల్లో తెలంగాణ ఊహించని రీతిలో విధ్వంసానికి గురి అయిందన్నారు. అధికారాన్ని ఏ విధంగా దుర్వినియోగం చేసారో చెప్పడానికి కాగ్ రిపోర్టు నిదర్శనమన్నారు. పదేండ్లపాటు అధికారాన్ని వారి స్వప్రయోజనాలకు వాడుకున్నారని విమర్శించారు.

**ముప్పై ఏళ్ళ తర్వాత ఆర్ట్స్ కాలేజీ కి అధికార హోదాలో క్యాబినెట్ మంత్రి**

ముప్పై సంవత్సరాల క్రితం క్యాబినెట్ మంత్రి హోదాలో సమాచార శాఖ మంత్రిగా డి.శ్రీనివాస్, ఉస్మానియా యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కాలేజీకి వెళ్ళారు. అప్పట్లో యూనివర్సిటీ అధికారులు ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఏ మంత్రి కూడా యూనివర్సిటీకి వెళ్ళలేదు. వెళ్ళే సాహసం కూడా చేయలేదు. గతంలో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ హైదరాబాద్‌లో పర్యటించి ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు ఓయూకు వచ్చిన సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. ఇప్పుడు ముప్పై ఏళ్ళ తర్వాత క్యాబినెట్ మంత్రి హోదాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో సోమవారం నాడు అడుగు పెట్టి గతాన్ని గుర్తు చేశారు.

# కామ్రేడ్ కోడి శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించిన మల్లి బాబు యాదవ్...



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్):** ఇల్లందు మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కోడి శ్రీరాములు యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. మంగళవారం వారి స్వగృహంలో డిసిసిబి డైరెక్టర్లు మేకల మల్లిబాబు యాదవ్, జనగం కోటేశ్వరావు లు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తన పాటలతో, మాటలతో కార్మిక కర్షక విద్యార్థి మేధావులను చైతన్య పరుస్తూ, తను పనిచేసే అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యలో వివిధ స్థాయిలో పనిచేసి, పాటలు పాడిన ఆ గొంతు నేడు మూగబోయిందని, ఆవేదన వ్యక్తం చేశారు. వారికి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. వారి పాట బ్రతికున్నంత కాలం వారు కూడా ప్రజల్లో అమరులై జీవిస్తారని వక్తలు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు టిడిపి మండల అధ్యక్షులు పుట్టా ఉపేందర్, కోడి మల్లయ్య, వర్రె లింగన్న, కోడి కృష్ణ, వర్రె వినయ్, కోడి రవి, కోడి వెంకటేష్, దాసరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నిమిషం లేటైనా నో ఎంట్రీ

**హైదరాబాద్ ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్):** తెలంగాణలో నేటి నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాలకు అనుమతించబోమని అధికారులు తెలిపారు. ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు ఈసారి 9,80,978 మంది విద్యార్థులు హాజరుకానున్నారని వివరించారు. వీరిలో 4,78,718 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం వారుండగా, 5,02,260 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం వారు ఉన్నారని తెలిపారు.

**521 సెంటర్లు ఏర్పాటు..**

సెకండియర్ పరీక్షలకు హాజరయ్యే వారిలో 58,071 మంది ప్రైవేట్ విద్యార్థులున్నట్టు వెల్లడించారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షల నిర్వహణకు 1,521 సెంటర్లను అధికారులు ఏర్పాటుచేసినట్లు చెప్పారు. వీటిలో 880 సెంటర్లను ప్రైవేట్ కాలేజీలుండగా, 407 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో, మరో 234 సెంటర్లను గురుకులాల్లో ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఇక పరీక్షల కోసం 27,900 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వర్తించనున్నారని పేర్కొన్నారు.

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్..**

అన్ని జిల్లాల్లోనూ అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, సిబ్బందిని పరీక్షల విధుల్లోకి తీసుకొంటున్నట్లు వివరించారు. కలెక్టర్లు, పోలీసు అధికారులు పరీక్షాకేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. సెల్ ఫోన్లపై కఠిన ఆంక్షలు విధించారు. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్ను ప్రోత్సహించిన యాజమాన్యాలపై సెక్షన్ 25 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలులో ఉంటుంది. విద్యార్థులు తమ హాల్ టికెట్లను %ంఎఅవ.ఎన్త్రన్త్ర.త్రశీజ.అఅ% వెబ్ సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు.

# 300 ఎకరాల్లో జీనోమ్ వ్యాలీ ఫేజ్-2..

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి సెమెంజాకు అవార్డును అందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మూడు వందల ఎకరాల్లో రూ.2000 కోట్ల పెట్టుబడులతో జీనోమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తాం. లక్ష కోట్ల పెట్టుబడులతో 10 ఫార్మా విలేజీలను ఏర్పాటు ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. దీంతో మౌలిక సదుపాయాలతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. 5 లక్షల మందికి కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. వికారాబాద్, మెదక్, నల్గొండ జిల్లాల్లో గ్రీన్ ఫీల్డ్ ఫార్మా సెక్టార్లలో ఈ ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేస్తాం. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఒక గంట ప్రయాణ దూరంలోని అత్యంత సమీపంలో వీటిని ఏర్పాటు చేస్తున్నందున ప్రపంచంలోని పారిశ్రామికవేత్తలందరికీ ఎంతో సదుపాయంగా ఉంటుంది.' అన్నారు. కొవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యానికి సంబంధించిన ఆందోళనలు ఉన్న పరిస్థితుల్లో హైదరాబాద్ వేదికగా జరుగుతోన్న బయోఏషియా సదస్సు కీలకంగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు. బయోసైన్స్ రాజధానిగా హైదరాబాద్ నేడు యావత్ మానవాళికి ఒక భరోసాగా నిలిచిందని అన్నారు. వైరస్ భయాలను ధీటుగా ఎదుర్కోగలమనే నమ్మకాన్ని హైదరాబాద్ కలిగించిందని, ఇప్పుడు ప్రపంచంలో వినియోగించే ప్రతి మూడు వ్యాక్సిన్లలో ఒకటి హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతోందని గుర్తు చేశారు. ఆరోగ్య భద్రత విషయంలో ప్రపంచంలోని అందరి సమస్యలు ఒకేలా ఉన్నాయని కొవిడ్ నిరూపించిందని, అయితే సమస్యల పరిష్కారాలను కూడా మనం కలిసికట్టుగానే సాధించాలని సీఎం సూచించారు. ఒక్క బయో సైన్సెస్ లోనే కాదు, ఐటీ-సాఫ్ట్ వేర్, రీసెర్చ్, స్టార్టప్ రంగాలకు రాజధానిగా ఉన్న హైదరాబాద్‌ను మరింత సమున్నతంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. అంతర్జాతీయ, దేశీయ సంస్థలు ఇక్కడ ఎలాంటి ఆటంకాలు లేకుండా కార్యకలాపాలు నిర్వహించేందుకు అవసరమైన అనుకూల వ్యవస్థలను బలోపేతం చేశామన్నారు. చిన్న స్టార్టప్‌లు, పెద్ద కార్పొరేట్ కంపెనీలకు వారధిగా నిలిచే ఎంఎస్ఎంఈ రంగానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. "మీరు నింగిలోని తారల వద్దకు చేరాలని కలలు కంటే.. మిమ్మల్ని అక్కడికి తీసుకెళ్లే రాకెట్ లా మా ప్రభుత్వం పనిచేస్తుంది" అని సీఎం వ్యాఖ్యానించారు. ఇటీవల దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు భారీ స్థాయిలో రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని గుర్తు చేశారు. ఏటా 5 కోట్ల డోసుల వ్యాక్సిన్ల ఉత్పత్తే లక్ష్యంగా ప్రఖ్యాత టకేడా సంస్థ ఇక్కడి బయోలాజికల్-ఈ సంస్థతో కలిసి హైదరాబాద్‌లో తయారీ కేంద్రం నెలకొల్పడాన్ని స్వాగతించారు. వైరస్‌ల వల్ల ప్రపంచంలో నెలకొన్న భయాలకు హైదరాబాద్ నుంచి నమ్మకాన్ని కల్పిస్తున్నామని సీఎం అన్నారు. జర్మనీకి చెందిన మిల్టేనీ సంస్థ తన రీసెర్చ్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిందని చెప్పారు. మానవాళికి మంచి చేసే చర్చలు, ముందడుగుతో హైదరాబాద్ బయో ఏషియా సదస్సు విజయవంతం కావాలని సీఎం ఆకాంక్షించారు.

# నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన...

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్):** పాలేరు : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజక వర్గంలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం పది గంటలకు తిరుమలాయపాలెంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఆ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. పదకొండు గంటలకు కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తానని పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరిలో మినీ క్రీడా మైదానానికి శంకుస్థాపన చేసి మండలంలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. అలాగే సాయంత్రం ఐదు గంటలకు 59వ డివిజన్ దానవాయిగూడెంలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# అన్నారుగూడెంలో ఘనంగా సాయినాథుని ఊరేగింపు...

**- పల్లకిని మోసిన ఆలయ చైర్మన్ మారెళ్ళ లక్ష్మణ్ రావు**

**ఖమ్మం / తల్లాడ ఫిబ్రవరి 27 ( అక్షరంన్యూస్ ):** తల్లాడ మండలం లోని అన్నారుగూడెం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా 16వ వార్షికోత్సవం రేపు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సాయినాథున్ని అన్నారుగూడెం పురవీధుల్లో పల్లకి సేవ భారీ ఊరేగింపు కోలాట బృందంతో



కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మారెళ్ళ లక్ష్మణరావు, నాయకులు తుమ్మలపల్లి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పల్లకిని మోశారు. ఈ సందర్భంగా తొలుత సాయిబాబాకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన సాయిబాబా మందిరం వార్షికోత్సవంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. 28 బుధవారం ఆలయ వార్షికోత్సవం తో పాటు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, భక్తులందరూ హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారెళ్ల మమత, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు, తుమ్మలపల్లి సత్యనారాయణ, రాయల వెంకటయ్య, పొన్నం కృష్ణయ్య ఆలయ కమిటీ నిర్వాహకులు సభ్యులు దుగ్గినేని గోపయ్య, నున్నా సాందీపులు, పూనాటి సత్యనారాయణ, పాపినేని మధుసూదన్ రావు, ఆపతి రామారావు, మల్లిడీ వెంకటేశ్వర్లు, మల్లిడి శేషయ్య, ఆపతి రామారావు, మారెళ్ళ వెంకటేశ్వరరావు, పసుమర్తి పుల్లారావు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# రాముడితో మోదీకి పోలికా..?

**- దేవుళ్ల పేరుతో బీజేపీ మత రాజకీయాలు**
**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**హైదరాబాద్ ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్):** మంత్రి పొన్నం ప్రభాకర్ పై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ చేసిన కామెంట్స్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పాలన కోసం.. పదవుల కోసం పాకు లాడేది బీజేపీ నేతలేనని ఫైర్ అయ్యారు. దేవుళ్ల పేరుతో బీజేపీ మత రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. గాంధీ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ 'బీజేపీ విజయ సంకల్ప యాత్ర పేరుతో కాంగ్రెస్ పై విమర్శలు చేస్తుంది. రాముడికి మోదీకి ఏం సంబంధం..? దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నరు. పాలనలో శ్రీరాముడిని అనుకరించాలి. విద్వేషపూరిత రాజకీయాలు చేయడం మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ అన్ని పార్టీ లను గౌరవిస్తుంది. స్వార్థం కోసం మహిళ లను కించపరచడం సరికాదు. పెట్టుబడిదారులు అంబానీ, ఆదానీ కోసమే వికసిత్ భారత్. తాము అధికారంలోకి రాగానే విదేశాల




నుంచి నల్లధ నం తీసుకొస్తామని చెప్పిన హామీ ఏమైంది..? అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు.

**రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకో సంజయ్..**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మాతృమూర్తిపై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. దేవుణ్ణి అడ్డం పెట్టుకొని బీజేపీ రాజకీయం చేస్తుందన్నారు. పొన్నం ప్రభాకర్ ఎక్కడ దేవుడి గురించి మాట్లాడలేదని స్పష్టంచేశారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేసే బండి సంజయ్ కి ప్రజలు బుద్ధి చెప్పాలి' అని పిలుపు నిచ్చారు.

## బిజెపి విజయ సంకల్ప యాత్ర జయప్రదం చేయండి

- బిజెపి కౌన్సిలర్ కొలుపుల శంకర్



**కొడకండ్ల,ఫిబ్రవరి27(అక్షరం న్యూస్):**భారతీయ జనతా పార్టీ కొడకండ్ల మండల శాఖ అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ అధ్యక్షతన విజయ్ సంకల్ప యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా హాజరైనా మానుకోట జిల్లా కార్యదర్శి తొర్రూర్ కౌన్సిలర్ కొలుపుల శంకర్ మాట్లాడుతూ విజయ సంకల్ప యాత్ర పాలకుర్తి నియోజకవర్గంలో మార్చ్ ఒకటో తేదీన ఉంటుందని పాలకుర్తిలో సభ నిర్వహించుకొని కొడకండ్ల మీదుగా వెళ్ళుతుంది కావున ప్రజలందరు తరలి వచ్చి ఈయాత్రను విజయవంతం చేయాలనీ వారు కోరారు.కేంద్రంలో మోడీ మూడోసారి ప్రధాని అవ్వడం ఖాయమని అన్నారు.ప్రపంచం నలుమూలల భారత్ గొప్పతనాన్ని,కీర్తి ప్రతిష్టలను ఎలుగెత్తి చాటిన మహోన్నత వ్యక్తి మోడీ అని అన్నారు.ఈ సమావేశం లో జిల్లా కార్యదర్శి సోమన్న,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కనయ్య,రమేష్, మహేష్,ఆంజనేయులు,మహేష్, ప్రకాష్,ఉపేందర్,మహేష్,అజయ్, ఉమేష్,సందీప్,సతీష్,రామకృష్ణ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన
- ఫిబ్రవరి 28 నుంచి మార్చి 16 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ
- ఇంటర్ పరీక్షల కోసం పెద్దపెల్లి జిల్లాలో 24 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి - 27 అక్షరం న్యూస్:** జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 28 నుండి మార్చి 16 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. జిల్లాలో 5213 మంది ఫస్ట్ ఇయర్ విద్యార్థులు, 5891 మంది సెకండ్ ఇయర్ విద్యార్థులు మొత్తం11,104 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరవుతున్నారని, వీరి కోసం 24 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేశామని, వీటిలో 16 ప్రభుత్వ, 8 ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయని తెలిపారు.

ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలు జరుగుతాయని, ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతించమని, ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్మెంట్ ఆఫీసర్లు నియమించామని , పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించడానికి ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ , జిల్లా పరీక్షల కమిటీ బృందం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు

ప్రతి పరీక్ష కేంద్రంలో అవసరమైన వసతులను సమకూర్చడం జరిగిందని, పరీక్షా కేంద్రాల్లో మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్ సౌకర్యం, సీసీ కెమెరాలు, ఫ్యాన్స్, లైట్స్ ఏర్పాటు చేశామని, ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రశ్నా పత్రాలను తెరిచే ప్రదేశాల్లో సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందని అన్నారు.

విద్యార్థులు సులభంగా పరీక్ష కేంద్రాన్ని చేరుకోవడానికి సెంటర్ లోకేషన్ యాప్ ని ఏర్పాటు చేశామని, ప్రైవేట్ యాజమాన్యాలు హాల్ టికెట్లను ఇవ్వని సందర్భంలో ఇంటర్మీడియట్ బోర్డు వెబ్సైట్లో హాల్ టికెట్లు ఉంచడం జరిగిందని, విద్యార్థులు వీటిని డౌన్లోడ్ చేసుకొని నేరుగా పరీక్షా కేంద్రానికి హాజరు కావచ్చునని, వీటి పైన ప్రిన్సిపల్ సంతకం లేకపోయినా అనుమతిస్తారని అన్నారు. విద్యార్థులందరూ సకాలంలో అనగా 8 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకొని ప్రశాంతంగా పరీక్షల్ని రాయాలని పెద్దపల్లి ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్):** ఈ నెల 28 నుంచి మార్చి 16 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు మంగళవారం తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని తెలంగాణ మాడల్ స్కూల్, ఏకేవీఆర్ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. పరీక్ష నిర్వహణపై సిబ్బందితో అవగాహన సమావేశం నిర్వహించారు. నిమిషం నిబంధన అమలు ఉంటుందని, సమయంలోపు పరీక్ష కేంద్రంలో ఉండేలా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. తెలిపారు. తెలంగాణ మాడల్ స్కూల్ పాఠశాల, ఏకెవిఆర్ జూనియర్, కాలేజ్ లలో మొత్తం 306 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ ఎం. సదానందం, ప్రిన్సిపల్ బండి కుమార్, భూపతి శ్రీకాంత్, డిపార్టుమెంటల్ అఫీసర్లు జి. మొగిలి, ఎస్. ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.


## క్రీడలకు సింగరేణి అధిక ప్రాధాన్యం

-ఆర్జీ-3 జీ.ఎం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్:** సింగరేణి సంస్థ క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఆర్జీ-3 జీ. ఎం ఎన్. సుధాకర రావు అన్నారు. రామగుండం -3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ అధ్వర్యంలో 2022-23 ఆర్థిక సంవ్సరానికి గాను ఏరియా స్థాయి లో నిర్వహించిన వివిధ క్రీడలలో విజేతలు గా నిలిచి రీజియన్ స్థాయి క్రీడలలో పాల్గొన్న వివిధ గనులు, విభాగాలకు చెందిన క్రీడా కారులకు మంగళ వారం జీ.ఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమం లో క్రీడా దుస్తులను ఆర్జీ -3 జీ.ఎం ఎన్. సుధాకర రావు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ క్రీడాకారులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, కోల్ ఇండియా స్థాయిలో రాణించి సంస్థ పేరును ఉన్నత స్థాయిలో నిలపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.ఐ. టి. యు.సి బ్రాంచ్ సెక్రటరీ ఎం. ఆర్.సి. రెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకట రమణ, ఎస్.వో.టు. జీ.ఎం జి. రఘు పతి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డి. వై.పి.ఎం గుర్రం శ్రీహరి, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ బి.వెంకటేశ్వర్లు లతో పాటు ఇతర అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్:** ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపర్ డెంట్స్,డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, కస్టోడియన్స్, జాయింట్ కస్టో డియన్స్, రూట్ ఆఫీసర్స్ ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి ఎంతో ప్రతిష్టాత్మకమైన పరీక్షల్ని ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు.మార్చి 18 నుండి ఏప్రిల్ రెండు వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు నిర్వహించబడతాయని ఆమె తెలిపారు. మొత్తం 12,341 మంది విద్యార్థులు అందులో 5900 మంది బాలురు 44 మంది బాలికలు పరీక్షకు హాజరు కానున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు 33 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రశ్న పత్రాలు భద్రపరచడానికి 23 పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. 73 మంది చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు73, 720 మంది ఇన్విజిలేటర్లు, 5 ఫ్లయింగ్ స్పాట్స్ బృందాలు విధులు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలను ముందుగానే తనిఖీ చేసి ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్న పత్రాలు జవాబు పత్రాలు తీసుకెళ్ళు అత్యంత జాగ్రత్త వహించాలని ఏదైనా పొరపాటు జరిగినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను హెచ్చరించారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని ఆమె తెలిపారు. విద్యార్థినిలను తనిఖీ చేయుటకు మహిళ కానిస్టేబుల్ లేదా మహిళ ఉపాధ్యాయురాలిని విధిగా అధికారులకు సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని ఆమె తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు,ఇన్విజిలేటర్లుసెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని చెప్పారు. మున్సిపల్ పంచాయతీ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మంచినీరు పరిశుద్ధ కార్యక్రమం మరుగుదొడ్ల నిర్వహణ తీరును పర్యవేక్షించాలనిచెప్పారు. దివ్యాంగులకు ప్రత్యేక రూములో కేటాయించాలని చెప్పారు.

ఎలాంటి మాల్ ప్రాక్టీస్కు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా పరీక్ష పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రవీంద్రనాథ్, డీఈవో వెంకటేశ్వర చారి,చీఫ్ సూపర్ డెంట్స్,డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, కస్టోడియన్స్, జాయింట్ కస్టో డియన్స్, రూట్ ఆఫీసర్స్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...





- ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**సూర్యాపేట/నేరేడుచర్ల/ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలనేరేడుచర్ల నందు స్వపరిపాలన దినోత్సవంఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజాప్రతినిధులుగావేషధారణలతో ఆనందోత్సాహాలతో పాల్గొని నటించి అలరించారు వివిధ హోదాల్లోవిధులునిర్వహిస్తూ అట్టి విధుల్లో ఎదురయ్యే సవాళ్లను స్వయంగా స్వానుబవంతో తెలుసుకున్నారు విద్యార్థులు హెచ్ఎం గా ఎం శ్రీరామ్ డి ఈ ఓ గా ఎం శివ ఎం ఈ ఓ గా టి విష్ణు జాయింట్ కలెక్టర్గా రామ్ చరణ్ తేజ మరియు దీక్ష వి వర్షిత సిరి తదితరులు ఉపాధ్యాయులపాత్రలలో ఉల్లాసంగా బోధించారు ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ప్రధానోపాధ్యాయులు ఒగ్గు రమేష్ ఉపాధ్యాయులు కే అన్నపూర్ణ బి విజయ ఎం భూదేవి ఫాతిమా శ్రీను పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం కోరుతూ తహసీల్దార్‌కి వినతి పత్రం





**సూర్యపేట/నేరేడుచర్ల/ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్):** నేరేడుచర్ల మండల కేంద్రంలోని పెంచికల్ దిన్నె గ్రామంలో యడవల్లి బజార్ అనే మేకల కాపరి తన మేకలను నివాసం ఉంచిన పాక షార్ట్ సర్క్యూట్ తో సోమవారం రాత్రి రెండు గంటల సమయాన దగ్ధం అయి సుమారు 30 వేల రూపాయల నష్టం వాటిల్లిందని ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని నేరేడుచర్ల మండల తాహసిల్దార్ సైదులు కి వినతి పత్రాన్ని సమర్పించిన నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు.

ఈ సందర్భంగా భార్గవ్ సైదులు మాట్లాడుతూ బజారు నిరుపేద కుటుంబానికి చెందిన వారిని తాను ఎంతగానో పెంచుకుంటున్న మేక అగ్నికి ఆహుతి (మృతి) అయిందని తనకు జరిగిన నష్టానికి ఆర్థిక సహాయం అందించాలని తాసిల్దార్ సైదులు ని కోరడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిరికొండ రామకృష్ణ పల్లె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షలు మంచిగా రాయండి

- మీకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మనస్ఫూర్తిగా బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నానని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్:** బుధవారం నుండి ఇంటర్ ప్రథమ ద్వితీయ పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థులకు విషెస్ తెలియజేస్తూ ఆమె ఒక ప్రకటన జారీ చేశారు. ఉజ్వల భవిష్యత్తు పునాది చేసే ఈ పరీక్షలు మీరు ప్రశాంతంగా వ్రాసేందుకు అన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. విద్యార్థులు ఎలాంటి వత్తిళ్లకు గురి కావద్దని, భయపడద్దని, నిర్భయంగా ధైర్యంగా పరీక్షలు రాయాలని చెప్పారు. ఒత్తిడికి గురయ్యే విద్యార్థులలో ఆత్మ స్థైర్యాన్ని నింపేందుకు భయాన్ని పోగొట్టేందుకు ప్రత్యేకంగా14416 టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టెలి మానస్ కు కాల్ చేస్తే నిపుణులైన మానసిక వైద్యులు ఉచిత కౌన్సెలింగ్ సేవలు అందిస్తారని చెప్పారు. అలాగే ఏదైనా సలహాలు సూచనలు కొరకు రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసిన 040-24601010,040-24655027 నెంబర్లకు కానీ, అలాగే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన 7997994366,8919961013,9441817478 కంట్రోల్ రూమ్ నెంబర్లకు కానీ, కాల్ చేసి సమస్యలను,సందేహాలను నివృత్తి చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులు ఎలాంటి మాల్ ప్రాక్టీస్కు పాల్పడకుండా నిర్భయంగా పరీక్షలు రాయాలని ఆమె చెప్పారు.

పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు, అదేవిధంగా విధులు నిర్వహించే సిబ్బంది, ఎవరికి సెల్ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు,తీసుకెళ్లడానికి అనుమతి లేదని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థులు ఏదేని ఆరోగ్య సమస్య ఏర్పడితే తక్షణమే పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన అత్యవసర వైద్య శిబిరంలో వైద్య సేవలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేయవద్దు అని చెప్పారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయని, ఉదయం తొమ్మిది గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్ష రాసేందుకు అనుమతి లేదని ఆమె చెప్పారు. నిమిషం నిబంధన అమల్లో ఉన్నందున విద్యార్థులు నిర్ణీత సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆమె స్పష్టం చేశారు. హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా %ష్ట్రజూర:ంఎఅవవఎస్త్రస్త్ర. స్త్రశీఱ. ఱఅ% వెబ్ సైట్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్లపై ఎలాంటి సంతకాల అవసరం లేదని, నేరుగా అనుమతిస్తారని ఆమె తెలిపారు.

## అయోధ్య రాముని దర్శనానికి బయలుదేరిన నవ చైతన్య యూత్ సభ్యులు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్:మండలంలోని ఉషన్న పల్లే గ్రామానికి చెందిన నవ చైతన్య యూత్ సభ్యులు మంగళవారం రోజున అయోధ్య బలరాముడి దర్శనానికి బయలుదేరారు.ముందుగా గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి,జై శ్రీరామ్ నినాదాలతో పెద్దపల్లి స్టేషన్ నుండి అయోధ్య కు తరలి వెళ్లారు.ముందుగా కాశీ విశ్వేశ్వర స్వామిని దర్శించుకుని అనంతరం అయోధ్యకు బయలుదేరి వెళ్తామని అన్నారు.హిందువుల చిరకాల స్వప్నం అయోధ్య రామ మందిరమని,దశాబ్దాల పోరాట ఫలితంగా నేడు అయోధ్యలో శ్రీరాముడు కొలువు తీరడం సంతోషకరమని మానవ జన్మలో ఒక్కసారైనా అయోధ్య రాముడి దర్శనం చేసుకుంటే జన్మ ధన్యమవుతుందని సభ్యులు పేర్కొన్నారు.బయలుదేరిన వారిలో నవచైతన్య యూత్ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు అనుముల భీమస్వామి (రాజిరెడ్డి) ప్రధాన కార్యదర్శి ముస్కు రామన్న,సహాయ కార్యదర్శి ఆకారపు రమణ రెడ్డి,కోశాధికారి అనుముల రాజు,సభ్యులు ముస్కు అశోక్,ముస్కు బుచ్చయ్య,ముస్కు తిరుపతి,నాగిరెడ్డి శ్రీనివాస్,మేడిద శ్రీనివాస్,మేడిద రమేష్,ఆవుల మల్లయ్య,ముస్కు కొండల్ రెడ్డి,ముస్కు అనంతయ్య,ముస్కు తిరుపతి (డిగ్రీ),కొనుకటి సంపత్,అనుముల బుచ్చయ్య,ముస్కు చిన్న అనంతయ్య,కొత్తి రాజిరెడ్డి లు ఉన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్: షేక్ ముజీబుద్దిన్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 27/అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి మున్సిపల్ కో ఆ ప్షన్ సభ్యుడుబిఆర్ఎస్ నాయకుడు షేఖ్ ముజీబుద్దిన్ బిఆర్ఎస్ కు రాజీనామా చే సి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు మంగళవారం ఆయన హైదరాబాదులోని ఎమ్మెల్యే నివా సంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ను కలిసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు ఎమ్మెల్యే ఆయన కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిమాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెన్న ల క్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అ జహర్ ఖాద్రి మాజీ కోఆప్షన్ మెంబర్ రఫీక్ కాంగ్రెస్ పార్టీనాయకులుచింతల శంకర్ బి ట్ల సురేందర్ రషీద్ తదితరులు పాల్గొన్నా రు

## గౌరెడ్డిపల్లిలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు





నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి/ ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్) నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి లో జిల్కర వంశీయులు శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాల ఘనంగా నిర్వహించారు ఉత్సవాలు పురస్కరించుకొని గత ఐదు రోజులుగా శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ కు పరుష రామునికి ప్రత్యేక పూజలు నిర్వహించి గంగా స్నానం చేయించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు చివరి రోజు మంగళవారం తండ్రి పేరు చెప్పమని పరుష రాముడు తల్లి రేణుక ఎల్లమ్మ ను వెంటాడం తో ఎల్లమ్మ ఇల్లు ఇల్లు తిరుగుతూ చివరగా మ్యాతరి ఇంటికి వెళ్లి లందలో దాచుకొనగా పరుష రాముడు లందలో నుండి తల్లిని బయటికి రమ్మని తండ్రి పేరు చెప్పమని వేడుకోవడం తదితర కార్యక్రమాలు అనంతరం భక్తి శ్రద్ధలతో బండారు వేసుకుని మొక్కలు తీర్చుకున్నారు.

## మైనారిటీ గురుకులంలో విద్యార్థులకు హి మోగ్లోబిన్ పరీక్షలు... ఉచితంగా మందుల పంపిణీ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 27/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి డివిజన్ లింగం పేట్ మండల కేంద్రంలోని లింగంపల్లి తెలం గాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల లో అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమం లో భాగంగామంగళవారం సీజనల్ గా వ చ్చేదగ్గుజలుబు వంటి వ్యాధులతో బాధప డకుండా విద్యార్థులకు ముందు జాగ్రత్త చ ర్యగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసర మైన మందులను విద్యార్థులకు ఉచితంగా అందజేశారుఈ సందర్భంగా డాక్టర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు భోజన సమయంలోవ్యక్తిగత పరిశుభ్రత పాటించా లని ఆహారంలో తాజా కూరగాయలు పం డ్లు గ్రుడ్లు మాంసకృత్తులతో కూడిన ఆహా రం తీసుకోవాలని సూచించారురక్తహీనత ఉన్న విద్యార్థులను రక్తపరీక్ష ద్వారా గుర్తిం చి ఉచితంగా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్ర లను అందజేసి రక్తహీనత వల్ల కలిగే నష్టం గురించి విద్యార్థులకు వివరించారుఈ కా ర్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి వెంకట రాములు ఆర్బిఎస్ కే డాక్టర్లు నిక్కత్ ఫార్మ సిస్ట్ ఉమారాణి ఎఎన్ఎం స్వప్న అధ్యాపక బృందం సిబ్బంది పాల్గొన్నారు

## రుణాల వసూలు బాధ్యత మేనేజర్ లదే..

- రుణాల వస్తువుల విషయంలో చిన్న సన్నకారు రైతులను ఇబ్బంది పెట్టొద్దు
- జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఖమ్మం బ్యాంక్ అధ్యక్షులు వెంకటేశ్వర రావు




ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్)

సొసైటీ రుణాలపై ఖమ్మం జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, బ్యాంక్ బ్రాంచ్ ల నుండి మంజూరు కాబడిన అన్ని రకముల రుణములను రికవరీ చేయవలసిన బాధ్యత బ్రాంచి మేనేజర్లదే అని, రికవరీ చర్యలలో భాగంగా బ్యాంకు నుండి తీసుకొని చర్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేవలం బ్యాంక్ లను మోసం చేసి , నకిలీ పత్రములు సమర్పించి ఋణాలు పొందిన వారి పై కటినమైన చర్యలు తీసుకోవా లని చెప్పారే తప్పా చిన్నా సన్నకారు రైతులనుంచి ఋణ వసూళ్ళ విషయములో ఇబ్బందులకు గురి చేయయోదన్నరు అని తెలియజేస్తూ. ఋణ వసూళ్ళ విషయములో తుమ్మల పేరు వాడుటను తీవ్రముగా ఖండించారు. సంఘాల యొక్క పరిస్తితి వివరించి ఋణ వసూలు చేయవలసినదిగా ఆదేశించారు. బ్యాంకు నుండి మంజూరు కాబడిన అన్ని రకముల రుణములను బ్యాంక్ నిబంధనలను అనుసరించి మాత్రమే రికవరీ చేయాలని అంతేకానీ ప్రభుత్వ పెద్దల పేరును దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

బ్యాంక్ సీఈఓ మాట్లాడుతూ రికవరీ చర్యలు సజావుగా జరిగే విధంగా చూడవలసిన బాధ్యతగల మేనేజర్లు రూల్స్ లోబడి పనిచేసి బ్యాంక్ ఎన్ పిఏ ను తగ్గించుటకు చర్యలు తీసుకోవాలని అదేశించారు.

## పాషా పాదయాత్రకు సంఘీభావం తెలిపిన డీసీసీ ఉపాధ్యక్షుడు సంగ స్వామి యాదవ్...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 27 (అక్షరం న్యూస్):**

వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలిస్తే కామారెడ్డి జిల్లాలోని బడా పహాడ్ కు పాదయాత్ర గా వస్తానని కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఎన్నికలకు ముందు దేవుడికి మొక్కుకున్నాడు. ఈ క్రమంలో ఆది శ్రీనివాస్ గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, మొక్కు తీర్చుకునే క్రమంలో సోమవారం తన స్వగ్రామం బావుసాయిపేట నుండి పాదయాత్ర ప్రారంభించి బడా పహాడ్ కు బయలుదేరి వెళ్లాడు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం యాత్ర కామారెడ్డి జిల్లాలోని రెడ్డిపల్లికి చేరుకోగా కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు సంగ స్వామి యాదవ్ వెళ్లి పాషా చేపడుతున్న యాత్రకు సంఘీభావం తెలిపి, పాషా ను శాలువాతో సన్మానించాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది కార్తీక్, మాజీ సర్పంచ్ కదిరే రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు మానుపటి పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన..

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 27/ అక్షరం న్యూస్ :/



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణసమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజక వర్గంలో బుధవారం పర్యటిస్తారని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం పది గంటలకు తిరుమలాయపాలెంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఆ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. పదకొండు గంటలకు కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తానని పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరిలో మినీ క్రీడా మైదానానికి శంకుస్థాపన చేసి మండలంలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. అలాగే సాయంత్రం ఐదు గంటలకు 59వ డివిజన్ దానవాయిగూడెంలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## రామ లక్ష్మణ పల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-27(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలంలోని రామ లక్ష్మణ పల్లి గ్రామంలోబిందు కంటిదవాఖాన ఎల్లారెడ్డి పెట్ వైద్యులు అజేయ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మాజీ సర్పంచ్ ధమ్మ.రవీందర్ రెడ్డి ప్రారంభించారు వచ్చినా వారికి పూర్తిగా కంటి పరీక్షలు నిర్వహించి పూర్తిగ అవసరమైన వారికి కంటి అద్దాలు .మరియు మందులు ఉచితంగా అందచేసారు. .కొంత మంది పేషంట్స్ లకు కంటి ఆపరేషన్స్ అవసరమని వైద్యులు సుచనమేరకు వారికి కంటి ఆపరేషన్స్ కూడా చేయడం జరుగుతుంది వైద్యులు తెలిపారు .గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పటు చేసినందుకు గ్రామస్తులు వైద్య బృందం కు కృతజ్ఞత తెలిపారు

## పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు





రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-27(ఆక్షరం న్యూస్)

గత వారం రోజుల క్రితం ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గుండెపోటు తో మరణించిన వరి చందు కుటుంబాన్ని, అలాగే ఆత్మహత్య కు పాల్పడ్డ కంచం ప్రసాద్ కుటుంబాన్ని , నిమ్మవారిపల్లె గ్రామంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన నిమ్మల ప్రభాకర్ ల కుటుంబాలను ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి జెడ్పిటిసి గుండం నర్సయ్య లు పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా భరోసా కల్పిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సయ్య పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షులు అనమేని రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వుచ్చిడి బాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## సర్దాపూర్ టిబి రహిత గ్రామంగా సిఫారస్



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల పట్టణం సర్దాపూర్ 9వ వార్డ్ వార్డ్ ఆఫీసులో టీబీ రహిత గ్రామంగా ఎంపిక సిఫారసు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రాములు వారి టీం సభ్యులు సమావేశంలో పాల్గొని సర్దాపూర్ విలేజ్ మొత్తంలో 35 మందిని టీబి అనుమానితులను టెస్టు చేయగా మొత్తం నెగెట్టు గా వచ్చినవి ఈ సందర్భంగా అధికారుల బృందం ఇట్టి సర్దాపూర్ గ్రామం టీవీ రహిత గ్రామంగా సిఫారసు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, డాక్టర్ రాములు, మురివర్ సిబ్బంది ఏం మమత, ఆశ వర్కర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డి.ఎస్.పి రవీందర్ రెడ్డి..

భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, ఫిబ్రవరి 27(అక్షరంన్యూస్ ): మణుగూరు డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి ఏడూళ్ల బయ్యారం పోలీస్ ను మంగళవారం సందర్శించారు. ఈ సంద ర్భంగా సీఐ కే శివప్రసాద్ ను సర్కిల్ పరిధిలో కేసుల వివరాలును అడిగి తెలుసుకు న్నారు. అలాగే సీసీ కెమెరాలను, రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు.



## మహాశివరాత్రి జాతరకు

# విస్తృతమైన ఏర్పాట్లు చేయాలి...

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.
- మార్చి 7 నుంచి మార్చి 9 వరకు 3 రోజుల పాటు మహాశివరాత్రి జాతర నిర్వహణ.
- 3 షిఫ్టులలో పారిశుధ్య కార్మికులను నియమించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి.
- తాత్కాలిక పార్కింగ్ లాట్స్ లను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలి.
- ప్రతి 100 మీటర్లకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలి.
- శివ భక్తుల కోసం అవసరమైన మేర సహాయ కేంద్రాలు ఏర్పాటు.
- మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో ఎస్పీ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్







రాజన్న సిరిసిల్ల/ వేములవాడ,ఫిబ్రవరి-27(అక్షరం న్యూస్): దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శైవ క్షేత్రంలో మహా శివరాత్రి జాతర నిర్వహణకు విస్తృతంగా ఏర్పాటు చేయాలని, ప్రణాళిక ప్రకారం నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వేములవాడలో మహాశివరాత్రి జాతర నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లను సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మార్చి 7 నుంచి మార్చి 9 వరకు 3 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరను విజయవంతంగా నిర్వహించేం దుకు ఆయా శాఖలకు అప్పగిం చిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇబ్బందులు కలుగకుండ అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

3 షిఫ్టులలో పారిశుధ్య కార్మికులను నియమించి ఆలయ ప్రాంగణం, జాతర పరిసరాలను నిరంతరాయంగా శుభ్రం చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్య కార్మికుల అటెండెన్స్ రెగ్యులర్ గా మానిటర్ చేసేందుకు సెక్టార్ వారీగా సంబంధిత అధికారులను నియమించాలని, మున్సిపల్, టెంపుల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. త్రాగునీరు మూత్రశాలలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. జాతర సందర్భంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బంది అవసరమైన మందులతో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు.

భక్తులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన మేర టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, దేవస్థానం క్యూలైన్లు పరిసర ప్రాంతాలు రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా భక్తులకు త్రాగునీటి వసతి కల్పించాలని, ప్రతి 100 మీటర్లకు త్రాగునీటి ట్యాపులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

మహాశివరాత్రి జాతర సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని, జాతర ప్రాంగణ మొత్తం సీసీ కెమెరాలు ఆధీనంలో ఉండేలా చూడాలని, సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో పనిచేయాలని, అన్ని శాఖల అధికారులు సిబ్బంది సహాయ సహకారంతో విధులు నిర్వహించాలని, భక్తులకు ఇబ్బందులు కలకుండా అవసరమైన మేర ఫ్లెక్సీ లు, సైన్ బోర్డులు, ఎంట్రీ, ఎక్సిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ మాట్లాడుతూ..ఈ సారి భక్తుల రద్దీ పెరిగే నేపథ్యంలో అవసరమైన మేర తాత్కాలిక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, క్యూలైన్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలుగకుండ ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, పోలీస్ బందోబస్తు సిబ్బందికి అవసరమైన వసతి ఏర్పాటు చేయాలని, పార్కింగ్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణకు జెసిబి, టోయింగ్ వాహనాలను సిద్ధం చేయాలని ఎస్పీ అన్నారు.

ఈ పర్యటనలో వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, ఆలయ ఈఈ రాజేష్, ఏఈఓ జయ కుమారి, టౌన్ సీఐ కరుణాకర్, ఆలయ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదు బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం




**కోహెడ/సిద్దిపేట,ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్)**

ఎంపీ బండి సంజయ్ కుమార్ అనని మాటను అన్నట్టుగా చిత్రీకరిస్తూ మంత్రి ప్రభాకర్ విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదని బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అన్నారు. బిజెపి శ్రేణులతో కలిసి ఖమ్మం వేంకటేశం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ పార్టీల పరంగానే వైవిద్యాలు తప్ప అన్ని పార్టీల నాయకులు స్నేహపూర్వక వాతావరణంతో కలిసిమెలిసి ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంతంలో ఎన్నడూలేని విధంగా అనని మాటను అన్నట్టుగా చిత్రీకరిస్తూ విద్వేషాలు రగలించేలా రాళ్ళ దాడులకు భౌతిక దాడులకు కాంగ్రెస్ కార్యకర్తలను ప్రోత్సహిస్తూ తెరలేపిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తీరు ఆయనపై ఉన్న గౌరవాన్ని తగ్గిస్తుందని స్థానిక ఎంపీ బండి సంజయ్ అనని మాటను అన్నట్టుగా మంత్రి పొన్నం ప్రభాకర్ అపాదించుకోని నియోజకవర్గంలో లేని కల్చర్ ను సృష్టించే విధానం సరైంది కాదని విమర్శించారు. హిందు ధర్మానికి బ్రాండ్ అంబాజిటర్ కట్టర్ హిందు టైగర్ బండి సంజయ్ తల్లుల గురించి చేడుగా మాట్లాడే వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి కాదని మహిళలను అమ్మవారిగా పూజించే గొప్ప సంస్కారం కలిగిన వ్యక్తి బండి సంజయ్ పై తప్పుడు ప్రచారం సాగిస్తూ యాత్రకు అడ్డంకులు సృష్టిస్తూ దాడులు చేస్తూ దిష్టిబొమ్మలను దాహనాలు చేయిస్తూ రాజకీయాలు చేయడం మంచి సంస్కృతి కాదని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో బిజెపి పార్టీలో వివిధ బాధ్యతల్లో ఉన్న నాయకులు మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, పిల్లి నర్సయ్య గౌడ్, గుగ్గిళ్ల శ్రీనివాస్, మామిడి కరుణాకర్ గౌడ్, కంది సత్యనారాయణ రెడ్డి, రామంచ రాంచంద్రరెడ్డి,కక్కర్ల దామోదర్ గౌడ్, సామల గిరిధర్, వేముల రమేష్, గాజుల వేంకటేశ్వర్లు, ఎదులపురం రాజు చారి, సుంకరి రవి, రాగుల రాజు యాదవ్, సానాది చంద్రం, పొన్నాల సాగర్, దానవేని రమేష్, గుంటి బాలయ్య, కొనవేని రవి, పొన్నాల బాబు, పెందోట భూ శంకరాచారి, తదితరులున్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కోసం ఏర్పాట్లను పరిశీలించిన తాసిల్దార్ బి యాకన్న

### ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు చర్యలు



**ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్)**

28. నుంచి నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కోసం ఓదెల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరిశీలించిన తాసిల్దార్ బి యాకన్న సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు అన్ని సిద్ధం చేశామని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు పగటిబంధు చర్యలు తీసుకోవాలని అన్నారు కార్యక్రమంలో తాసిల్దార్ తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్ ప్రిన్సిపల్ శారద తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద ఖాళీగా ఉన్న పోస్టులకు మార్చ్ 2లోగా దరఖాస్తు చేసుకోవాలి

**డి.ఎం.అండ్ హెచ్. ఓ. ప్రమోద్ కుమార్**

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -27 అక్షరం న్యూస్

జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం క్రింద (13) రకాల పోస్టులలో, వైద్యాధికారి (09), దంత వైద్యాదికారి (01), యం.ఎల్.హెచ్.పి. (09), స్టాఫ్ నర్స్ (25), సైకాలజిస్ట్ (01), ఎర్లీ ఇటర్వెన్షనిస్ట్ కమ్ స్పెషల్ ఎడ్యుకేటర్ (01), అడియోలజిస్ట్ / స్పీచ్ థెరపిస్టు (01), పార్మాసిస్ట్ (02), వి.సి.సి.ఎమ్ (01), డి.ఇ.ఓ కమ్ అకౌంటెంట్ (01), ఏ.ఎన్.ఎం.(07), ఆప్తోమెట్రిస్ట్ (01), సపోర్టింగ్ స్టాఫ్ (01) లను కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతిపై మొత్తం (60) పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

దరఖాస్తులను మార్చ్ 2న సాయంత్రం 5గంటలలోపు అప్లికేషన్ ఫీజు మూడు వందల రూపాయలు (వికలాంగులకు, ఎస్.సి., ఎస్.టి లకు మినహాయింపు) డి.డి. ని %ణ×ూ-౦=×జు వీజుణ×జూూ ౚ ౖజుూూ౧ ూఖీఖీ×జజు=,ూజుణణూూూూూ×% పేరున తీసి, కార్యాలయంలో సమర్పించాలని, ధరఖాస్తు ఫారమ్, విద్యార్హత, ఇతర వివరాలు జిల్లా వెబ్సైట్ %షఒఒ.జూవ౦ఱజూఖ్రీశ్రీఱ్.వశ్రీఖఅస్త్రుఖఆ.ౖశ్రీజ.అఅ% నందు ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. గతంలో జనవరి 10న జారీచేసిన నోటిఫికేషన్ లు ఆర్.బి.ఎస్.కె. క్రింద డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (%ణజు×జ%) లోని (12) పోస్టుల నియమాకం నోటిఫికేషన్ ను, అలాగే జనవరి 25న జారీ చేసిన యు పి హెచ్ సి నోటిఫికేషన్ లను జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రద్దు చేయడం జరిగినదని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

# రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే మా లక్ష్యం నూతన చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పోత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా పాత్కపల్లి గ్రామానికి చెందిన ఆళ్ల సుమన్ రెడ్డి వైస్ చైర్మన్ గా కనగర్తి గ్రామానికి చెందిన తాళ్లపల్లి సదయ్య లు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ప్రాథమిక వ్యవసాయ సహకార జిల్లా అధికారి శ్రీ మాల తెలియజేశారు అనంతరం చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన ఆళ్ల సుమన్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ నాకి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే విజయరమణారావుకు అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి కి అదేవిధంగా నాకు సహకరించిన నాతోటి డైరెక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు మంచి ఆలోచన విధానంతో ముందుకెళ్తానని రైతుల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే పని చేస్తామని ఆరు కాలం కష్టపడి పండించిన పంటను ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ప్రతి గ్రామంలో కోపరేటివ్ సంఘం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అదేవిధంగా సొసైటీ ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులను అందిస్తామని అన్నారు ఈ నేపథ్యంలో ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి సదయ్య మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పగించిన మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు



రైతులు పండించిన దాన్యం సకాలంలో కొనుగోలు చేసే విధంగా అదే విధంగా ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ నేపథ్యంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా ఉత్కంఠ భరితంగా సాగిన చైర్మన్ పదవిపై నేటితో స్థిరపడిందని అవిశ్వాసంలో సోదరుడు సుమన్ రెడ్డికి చైర్మన్ రావడం చాలా ఆనందంగా ఉందని దీనికి సహకరించిన మిగతా డైరెక్టర్లకు పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాలతో సహకార సంఘం అభివృద్ధికి తమ వంతు తప్పకుండా సహకారాలు అందిస్తామని రాబోయే కాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు అన్వేషిస్తూ విజ్ఞన నాయకత్వంలో రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారు పండించిన పంట సేకరించడంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే మా ప్రభుత్వ ద్వేయమని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కట్కూరి కవిత బొంగోని శ్రీనివాస్ కాంతాల సమ్మిరెడ్డి చింతం కుమార్ స్వామి కోట విజయ గుగులోతు పర్ష నాయక్ సీఈవో అంజిరెడ్డి అంకం రమేష్ ఎంపిటిసి రాగి రవీందర్ రెడ్డి చీకట్లో మొండయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 27/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బిఆర్ఎస్ బిజెపిల నుండికాంగ్రెస్ లోకి చేరి కల ప్రవాహం కొనసాగుతుంది రెండు రోజు ల క్రితం నియోజకవర్గంలోని సదాశివ నగ ర్ నాగిరెడ్డిపేట ఎల్లారెడ్డి మండలాల బిఆర్ ఎస్ బిజెపి పార్టీలకు చెందిన మాజీ సర్పం చులు పిఏసిఎస్ చైర్మన్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. తాజా గా మంగళవారం ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని భిక్నూర్ గ్రామ పిఏసిఎస్ డైరెక్టర్ సు ఖేందర్ రెడ్డి సాయి రెడ్డి బిజెపి ఐటీ సెల్ మండల కన్వీనర్ రవి బిజెపికి రాజీనామా చేసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆ హ్వానించారు . కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎల్లారెడ్డి మాజీ ఎంపీపీ చెన్న లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు అజహర్ ఖాద్రి బిట్ల సురేందర్ తదిత రులు పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి ..

**ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ నాయక్**

రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట /ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్) గంభీరావుపేట మండలం పరిధిలో ఇంటర్ మొదటి మరియు రెండవ సంవత్సర వార్షిక పరీక్షలకు అవసరం అయిన సౌకర్యాలు సర్వంసిద్ధం చేశామని కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ నాయక్ తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని ,ఒక నిమిషం నిబంధన ఉన్నందున విద్యార్థులు ఉదయం 8 గంటలవరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని,144 సెక్షన్ అమలులో ఉందని పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు, మరియు విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు గడియారాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదని ప్రిన్సిపాల్ తెలిపారు.పరీక్ష కేంద్రాలలో తాగునీరు ,విద్యుత్ వసతులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ప్రథమ సంవత్సర పరీక్షలు రాసే విద్యార్థులు 261 మంది అని ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసే విద్యార్థులు 202 అని ఈ విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆదర్శ పాఠశాల గురుకుల పాఠశాల చెందిన విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.

## నేటి నుండి ఇంటర్ పరీక్షలు

**ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ఏర్పాట్లు పూర్తి**



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-27(అక్షరం న్యూస్)

నేటి నుంచి నిర్వహించే ఇంటర్మీడి యట్ పబ్లిక్ పరీక్షల కోసం మండల కేంద్రమైన ముస్తా బాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు పరీక్షల డిపార్ట్మెంట్ అధికారి ఎన్ శ్రీనివాస్ తెలిపారు. ముస్తాబాద్ మండల పరిధిలో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలకు అన్ని సిద్ధం చేశామని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేనందుకు పకడ్బందీగా చర్యలు తీసుకున్నామని అన్నారు పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని కానీ, ఒక నిమిషం నిబంధన ఉన్నందున విద్యార్థులు ఉదయం 8 గంటలకే కళాశాలకు చేరుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రథమ సంవత్సర పరీక్షలు రాసే విద్యార్థులు 261 ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు 202 అని తెలిపారు పరీక్ష కు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాల ,గురుకుల పాఠశాల చెందిన విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించమని ఈ సందర్భంగా పేర్కొన్నారు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు.

## గ్యారంటీ లు అమలు చేస్తున్న నేపథ్యంలో మహిళలకు మిఠాయిల పంపిణీ





రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-27(అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లో భాగంగా మరో రెండు గ్యారెంటీలు గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ మహాలక్ష్మి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాల ప్రారంభ వేడుకకు ముస్తాబాద్ మండల కేంద్రం నుండి మహిళలు తరలి వెళ్లడంతో వారికి ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబి కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడేది అన్నారు అందులో భాగంగానే అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆరోగ్యశ్రీ పథకాన్ని అందించామని, అలాగే మరో రెండు గ్యారెంటీ పథకాలు గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ మరియు మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అమలుకు శ్రీకారం చుట్టాము అన్నారు. త్వరలోనే ఇచ్చిన అన్ని హామీలు ఇచ్చిన మాట ప్రకారంగా అమలు చేసి తీరుతాం ఇది కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బడుగు బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేసి ప్రభుత్వ వ్యవస్థలను విధ్వంసం చేసి ఫామ్ హౌస్ లలో పండుకుని ప్రభుత్వాన్ని నడిపిన కారు పార్టీ వాళ్లు కారుకూతలు కూయడం విడ్డూరమన్నారుబి గత 10 ఎండ్లలో చేతకాని వారికి అధికారం కట్టబెడితే ఎక్కడ పడితే అక్కడ ఏ ఒక్క శాఖను విడవకుండా పేద ప్రజల సొమ్మును దోచుకు తిన్నారు అని మండి పడ్డారు వారి భరతం పట్టి వారిని జైలుకు పంపించి అక్రమంగా దోచుకున్న సొమ్మును కక్కిస్తుంది అని అన్నారు.జడ్పిటిసి గుండం నర్సయ్య పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, ప్యాక్స్ డైరెక్టర్ కొండల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కిషన్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు, కొండాపూర్ మద్దికుంట చికోడు గ్రామ శాఖ అధ్యక్షులు గాంత రాజు దొనకుల కొండయ్య బుగ్గ రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్ సీనియర్ నాయకులు వెల్మల రాంరెడ్డి ఉచ్చిడి బాల్ రెడ్డి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెర్లు మద్ది మత్స్యకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**జిల్లా మత్స్యకార చైర్మన్ చొప్పరి రామ చంద్రం**





రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్/ ఫిబ్రవరి-27(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో మోత్కుల చెరువు లో సుమారు 5 వేల చేప పిల్లలు మృతి చెందడం తో తెర్లుమద్ది గ్రామ మత్స్య కారులు జీవనోపాధి కోల్పోయారని ,వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని జిల్లా మత్స్యశాఖ చైర్మన్ చొప్పరి రామచంద్రము ప్రభుత్వం కు విజ్ఞప్తి చేసారు. మంగళవారం జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్ ఆదేశాలతో ఫీల్డ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ స్పెషల్ ఆఫీసర్ వంశీకృష్ణ ఎంపీటీసీ సంఘటన స్థలాన్ని చేరుకొని చెరువును పరిశీలించారు.ఈ సందర్భంగా మత్స్యశాఖ చైర్మన్ చొప్పరి రామచంద్రం మాట్లాడుతూ తెర్లు మద్ది మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆర్థికంగా నష్టపోయారని, చెరువులో ఎవరైనా విష ప్రయోగం చేశారా లేక ఏవైనా కలుషిత నీరు చేరి చేపలు మృత్యువాత పడ్డాయా అనే విషయం అధికారుల విచారణ బయటపడే అవకాశం ఉంటుందని తెలిపారు. సంఘమును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాంగోపాల్ తేర్లుమద్ది మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఈర్ల పరుశురాములు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజమల్లయ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ముస్తాబాద్ పోలీసు స్టేషన్ లో బండి సంజయ్ పై కాంగ్రెస్ శ్రేణుల ఫిర్యాదు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-27(అక్షరం న్యూస్)

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి , బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై ఫిబ్రవరి 26 వ తేదీ సోమవారం అనుచిత వ్యాఖ్యలు చేసిన కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ పై ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల తో కలసి మంగళవారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.సంజయ్ పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని వారు కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం పేరు సెంటిమెంట్ ను వాడుకుని గెలిచిన మీరు గడచిన ఐదేళ్లలో కరీంనగర్ నియోజకవర్గానికి కొత్తగా చేసిందేమిటి అని ప్రశ్నించారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా గతంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎంతో కష్టపడి ఎన్నో మౌలిక వసతులు టెక్స్టైల్స్ పార్కులు తెచ్చి పార్లమెంటులో తెలంగాణ కోసం కొట్లాడి పెప్పర్ స్ప్రే దాడిని సైతం తట్టుకొని తెలంగాణ బిల్లు పాస్ అయ్యేలా చేసిన అట్లాంటి వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికయినా మాట్లాడే అనుచిత వ్యాఖ్యలు మానుకొవలని కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరించారు. బిఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కిషన్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు మాజీ జెడ్పిటిసి యాదగిరి గౌడ్ పాక్స్ డైరెక్టర్ కొండల్ రెడ్డి ఎస్సీ సెల్ బీసీ సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు శ్రీల ప్రశాంత్ గూడెం కొండాపూర్ మద్దికుంట చీకోడు గ్రామ శాఖ అధ్యక్షులు బాలయ్య గాంత రాజు దునుకుల కొండయ్య కొప్పు రమేష్ మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమరయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్ సీనియర్ నాయకులు వెలుముల రా%శీ%రెడ్డి ఉచ్చిడి బాల్ రెడ్డి మాధాసు అనిల్ బాల్ రాజు పోతారం నవీన్ గౌడ్ పోతారం వంశీ గౌడ్ కరుణాకర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుబి

## ఒత్తిడి లేకుండా 'పది' పరీక్షలు రాయాలి

**బీ ఆర్ ఎస్వీ మండల అధ్యక్షుడు ఎం డి నవాజ్**





రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-27(అక్షరం న్యూస్)

విద్యార్థులు ఎటువంటి ఒత్తడికి గురికాకుండా పదో తరగతి పరీక్షలు రాయలని ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్వీ మండల అధ్యక్షుడు ఎం డి నవాజ్ అన్నారు ,గిఫ్ట్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు మార్చి 18 వ తేదీ నుండి జరుగబోవు 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థినీ,విద్యార్థులకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ప్యాడ్లు పెన్స్ పంపియడంతో.. వాటిని మంగళవారం ముస్తాబాద్ మండల కేంద్రం లో బీ ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు ఎం డి నవాజ్ ఆధ్వర్యంలో నామపూర్ ఆదర్శ పాఠశాల లో గురుకుల పాఠశాల ల లో 10వ తర్గతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు బీ ఆర్ ఎస్ వి శ్రేణుల తో కలిసి అందచేసారు.ఈ సందర్భంగా నవాజ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగాచదివి మంచి మార్కులు తీసుకురావడంతో పాటు జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. అప్పుడే చదువుచెప్పిన ఉపాధ్యాయులకు చదివించిన తల్లిదం డ్రులకు మంచి బహుమతి ఇచ్చినట్లు అవుతుందన్నారు.ఎలాంటి భయాందోళన గురి కాకుండా పరీక్షలు రాయాలని విద్యార్థిని విద్యార్థుల కు సూచించారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్వీ పట్టణ అధ్యక్షులు చిలువేరీ ప్రశాంత్ బీ ఆర్ ఎస్ వి నాయకులు రషీద్,భాను,అధిల్,మెరుగు నవీన్,ఆనంద్,తాళ్ల నవీన్,హయత్ విద్యార్థులు,పాలుగోన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక (విజ్ఞాన, గణితశాస్త్ర) నైపుణ్యాలను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్







రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-27(అక్షరం న్యూస్)

విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక (విజ్ఞాన, గణితశాస్త్ర) నైపుణ్యాలను వెలికితీసి వారి ప్రతిభకు పదునుపెట్టే సైన్స్ ఫెయిర్ ను ఏర్పటు చేసినట్లు ముస్తాబాద్ ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి అన్నారు,జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాల లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు.విద్యార్థిని విద్యార్థులు అన్ని సబ్జెక్టుల నుంచి వివిధ నమూనాలను ప్రదర్శించారు. ఇందులో స్వచ్ఛభారత్, గ్లోబల్ వార్మింగ్ అలారం, క్షేత్రగణిత, జానపద కళలు, రామాయణం మొదలగు మోడల్స్ ఎగ్జిబిషన్లు నిర్వహించారు ఈ సందర్భంగా కాంప్లెక్స్ పరిధిలో ఉన్న వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సైన్స్ నమూనాలను పరిశీలించారు వీటిని విద్యార్థులకు తయారుచేసినవారు చక్కగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీ సివి రామన్ పరిశోధ ఫలితాన్ని ధ్రువీకరించిన రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందని . నేటి విద్యార్థులు రామన్ ను ఆదర్శంగా తీసుకొని సైన్స్ లో దేశభక్తిని సామర్థ్యాలను ప్రపంచానికి చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు రాజిరెడ్డి ఉపాధ్యాయులు ఆనందం, పద్మ, బాల్ లింగం. రాజిరెడ్డి. రవీందర్, బుచ్చిరెడ్డి, జబీన్. షాదుల్. లక్ష్మణ్ సి ఆర్పీ పర్శరాములు,ఎం ఆర్ సి సిబ్బంది తుమ్మ రాజేందర్. వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఎంపీ బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు...



కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై కరీంనగర్ ఎంపి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అల్గునూర్ చౌరస్తా లో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎలక్షన్లు రాగానే మతలను, పార్టిలను, యువతను రెచ్చగొడుతూ పబ్బం కట్టుకునే బండి సంజయ్ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో నియోజకవర్గానికి ఏమి చేశాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఉద్యమం చేసిన ఒక మహానీయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు అన్నారు.ఎంపి స్థాయిలో ఉండి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం నీ స్థాయికి నిదర్శనం అని అన్నారు..మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని యెడల బండి సంజయ్ ని ఎక్కడకక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు, మండల నాయుకులు, తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ చిల్లర బుద్ధులు ప్రజలకు తెలుస్తున్నాయి


- **జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**



కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)

హుస్నాబాద్ నియోజకవర్గం లో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేస్తున్న ప్రజాహిత యాత్ర పై రాళ్ళ దాడి చేసిన కాంగ్రెస్ నాయకుల చిల్లర బుద్ధులను ప్రజలు గమనిస్తున్నారని కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండల కేంద్రం లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో శాంతియుతంగా జరుగుతున్న ప్రజాహిత యాత్ర లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటుండటంతో కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు.సంజయ్ మాటలను వక్రీకరణ చేసి లేనిపోని కాంగ్రెస్ వారు రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.గతంలో బండి సంజయ్ పై కరీంనగర్ లో పోటీ చేసిన పొన్నం ప్రభాకర్ మూడవ స్థానంలో నిలిచిన సందర్భం ఇంకా మర్చిపోలేక ఇలా దాడులు చేసి చిల్లర గుణాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు.ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతున్న యాత్ర కు పోలీస్ యంత్రాంగం బందోబస్తు కలిగించాలని లేనిపక్షం లో ప్రజలే రక్షణగా ఉంటారని తెలిపారు.మరోసారి ఇలాంటి దాడులు చేసినట్లుయితే పార్టీ కార్యకర్తలు కూడా ప్రతి దాడులు చేస్తామని హెచ్చరించారు.

## లక్ష్మీపూర్ అర్బన్ హెల్త్ సెంటర్ లో లయన్స్ క్లబ్ స్పూర్తి అన్నదానం




జ్యోతి నగర్ ఫిబ్రవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎఫ్సీఐ సమీపంలోని లక్ష్యం పురం గ్రామంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లో మంగళవారం లయన్ గుంత వినోద్ లక్ష్మి ప్రసన్న జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడిచే వీల్స్ ఆర్ మీల్స్ ద్వారా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని లయన్స్ క్లబ్ స్పూర్తి అధ్యక్షులు సంధినేని గోపాల్ రావు రవికుమార్ పల్లెర్ల కిరణ్ వినోద్ లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆత్మీయ సమ్మేళనం

**వరంగల్ జిల్లా /తూర్పు నియోజకవర్గం /అక్షరం న్యూస్**

:వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేలన కార్యక్రమంలో ఎర్రబెల్లి. ప్రదీప్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నాడు. అనంతరం ప్రదీప్ రావు మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలనే సంకల్పంతో నా గెలుపు కోసం అందరూ ఎంతగానో శ్రమించారు. అయినప్పటికీ స్వల్ప తేడాతో విజయానికి చేరువ అవ్వగలిగం. అయినా ప్రతి ఒక్కరి శ్రమ 52వేల మెజారిటీని సాధించింది. గెలిచిన ఓడిన మన నినాదం ప్రజల్లోనే ఉండి ప్రజల కోసం పనిచేయడం. అలాంటి గొప్ప ఆశయంతో ఉన్న మన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశాడు.ఇది ఆత్మీయ సభ కాదు, బిజెపి ఆప్తులను ఏకం చేసే సభ అని అన్నాడు. ప్రతి కార్యకర్త ధైర్యంగా ఉండాలని వారికి ఎప్పుడు ఏ సమయంలో ఇలాంటి అవసరం వచ్చిన 24గంటలు నా ఇంటి తలుపులు తీసే ఉంటాయని అన్నాడు. రేపటి పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వడమే మన ముందున్న లక్ష్యం అని అన్నాడు.పదవులు ఉంటేనో, లేక ఎన్నికలు వస్తున్నాయి అంటేనే ప్రజల్లో కనిపించే నాయకులం మనం కాదని, భూ కబ్జాలు, అక్రమ కేసులు బనాయించడం లాంటివి మన పార్టీలో లేవని ప్రజలకు కూడా అర్థమవుతుంది. ఏది ఏమైనా రాబోయే కాలం భారతీయ జనతా పార్టీ అమృత కాలమేనని అన్నాడు. ఈ సమావేశానికి విచ్చేసిన నాయకులకు, కార్యకర్తలకు, పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశాడు..ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వర్ రావు, వరంగల్ పార్లమెంట్ ప్రబారి మురలీధర్ గౌడ్, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, వన్నాల వెంకటరమణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధం నరేష్, పిట్టల కిరణ్, కనుకుంట్ల రంజిత్,



రత్నం కృష్ణ కిషోర్, తూర్పు నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, గాడిపెల్లి రాజేశ్వర్, జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్,అధికార ప్రతినిధి తాబేటి వెంకట్ గౌడ్, మార్టిన్ లూథర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులను కలిసిన టీపీసీసీ కార్యదర్శి పెర్క శ్యామ్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్రము లో రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ గురించి ముందస్తు ప్రచారంలో భాగంగా టీపీసీసీ కార్యదర్శి పెర్క శ్యామ్ సింగరేణి సంస్థ ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో పనిచేసే కార్మికుల తో సమావేశం అయ్యారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా
పెర్క శ్యామ్ మాట్లాడుతూ తాను ఎంపీ ఎన్నికల్లో పోటీలో ఉన్నానని, తనకు మద్దతుగా నిలవాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. దేశంలోని ప్రజలు ప్రభుత్వ మార్పు కోరుకుంటారని, బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు ఋణ మాఫీ చేస్తూ పేదలకు చెందాల్సిన సొమ్మును కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా కట్టబెడుతున్నారని, బీజేపీ ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మిక హక్కులు అమలు జరుగుతుందన్నారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో పెద్దపల్లి లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కార్మికులను కోరారు.పెర్క శ్యామ్ కి ఓసీపీ-3 ప్రాజెక్ట్ కార్మికుల మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు వాసంశెట్టి మార్కండేయ, ప్రాజెక్ట్ సెక్రటరీ సిహెచ్. ప్రసాద్, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ లింగమూర్తి, జి సదయ్య, ఇస్మాయిల్, బంగారు స్వామి, ఏ.రవీందర్ రెడ్డి, కొంగ రవీందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వనదేవతల ఆదాయం సుమారు10 లక్షలు



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్ )**

ఓదెల మండలంలోని కొలనూరు గుట్టలలో వెలిసిన సమ్మక్క సారలమ్మ జాతర మూడు రోజుల ఆదాయం సుమారు పది లక్షలు వచ్చిందని చైర్మన్ ప్రకటించారు స్థానిక వివరాలకు వెళ్తే కొలనూరు గుట్టలో వెలసిన సమ్మక్క సారలమ్మ జాతర సంబంధించిన హుండీలను కొలనూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో హుండీలను మంగళవారం లెక్కించారు దాదాపు ఉండి ఆదాయం 7,78, 476, అదేవిధంగా కేశఖండన, మొక్కుబడి, ఇతర చిట్టీల ద్వారా వచ్చిన ఆదాయం రెండు లక్షల 21140 రూపాయలు మొత్తం గాను 9 లక్షల 99 వేల 616 రూపాయలు వచ్చినట్టు మిశ్రమం బంగారం వెండి రాలేదని జాతర నిర్వాహక కమిటీ చైర్మన్ డేవిడ్ స్వామి రెడ్డి తెలిపినారు ఈ కార్యక్రమాల్లో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ఈవో బి సదయ్య జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి సీనియర్ అసిస్టెంట్ రత్నాకర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవి ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్ కర్రి సంజీవరెడ్డి కమిటీ డైరెక్టర్లు సామ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే విజ్జన్న



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 27(అక్షరం న్యూస్)**

ఓదెల మండల లోని. ఇందుర్తి గ్రామానికి చెందిన తుమ్మ సదానందం కు. అనారోగ్య రీత్యా సిఎంఆర్ రెండు లక్షల రూపాయలు చెక్కును . అదేవిధంగా గూడెం గ్రామానికి చెందిన బేతి రవీందర్ లక్ష రూపాయల సీఎంఆర్ ఎల్ఓసి చెక్కును బాధ్యత కుటుంబాలకు అందించిన చింతకుంట విజయ రామారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎవరికి ఆపద వచ్చినా ఈ విజ్జన్న ఆదుకుంటాడని ఆ విషయం మర్చిపోదని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 27/అక్ష రంన్యూస్:**

ఎల్లారెడ్డి మున్సిపల్ రూట్ నం బర్ 2 పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సె క్టార్ ఆఫీసర్ నారాయణ పరిశీలించారు మంగళవారం ఆయన సిబ్బందితో కలిసి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ క ళాశాలలోని 246 పోలింగ్ కేంద్రాన్ని మున్సి పల్ ప్రాంగణంలోని 2 పోలింగ్ కేంద్రాలను ఎర్రమన్ను కుచ్చాలోని 2 పోలింగ్ కేంద్రాల ను మల్లయ్య పల్లి మాచాపూర్ అచ్చాయ పల్లి పోలింగ్ కేంద్రాలను సందర్శించిఅక్క డ ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నా రు. ఈ కార్యక్రమంలో బిఎల్ ఓ రేఖ ఏ ఎస్ ఐ విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు విద్యా సాగర్,2వ వార్డ్ కు చెందినఓటర్లు అమృ త్ నరేశ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




## సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు మంజూరు

**-హర్షం వ్యక్తం చేసిన సిరిసిల్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్**




**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడం పట్ల సిరిసిల్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్రెడ్డి చొరవతో పది కోట్ల రూపాయలు మంజూరు కావడంపై సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయలు మంజూరులో రెండు కోట్ల రూపాయలు సిరిసిల్ల పట్టణానికి మంజూరు చేశారు. సిరిసిల్ల పట్టణం గర్ల్స్ హైస్కూల్లో మూత్రశాలలు బోర్లకు, ప్రతి వార్డులో డ్రైనేజీలు, రోడ్డు నిర్మాణ పనులకు వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, జిల్లా నాయకులు వైద్య శివప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు స్వర్గం రాజు, నక్క నరసయ్య, రఫీ, అస్లాం, నల్ల శ్రావణ్, గడ్డం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్లో వెలుగని హైమాస్ లైట్లు



**కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో ప్రతి మంగళవారం గ్రామసంతను, గ్రామస్తులతోపాటు వివిధ గ్రామాలకు చెందిన వారు కలిసి నిర్వహిస్తున్నారు.అయితే ఈ గ్రామసంత సాయంకాలం జరుగుతుండడంతో గ్రామంలోని వీధిలైట్లు వెలగక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు గ్రామంలో వీధి కుక్కలు గ్రామ సంతలో తిరుగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎన్నిసార్లు వీధి దీపాల గురించి అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## స్వచ్ఛంద ప్రజా సేవా చేసే సంస్థలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది

**భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానమునకు పూర్వ వైభవం తీసుకొస్తాం, అభివృద్ధి చేసి చూపిస్తాం- మల్లు నందిని విక్రమార్క**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 27/ అక్షరం న్యూస్ :**

స్వచ్ఛందంగా ప్రజాసేవ చేసే వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు సహకరిస్తుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నందిని విక్రమార్క పేర్కొన్నారు, మంగళవారం స్థానిక శ్రీనిధి రెసిడెన్సి లో ఏర్పాటు చేసిన గ్లోబల్ హ్యూమానిటేరియన్ మిషన్ వ్యవస్థాపకులు సద్గురు మధుసూదన్ సాయి స్పిరిచువల్ స్పీచ్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బడికి వెళ్తున్న విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని సద్గురు మధుసూదన్ సాయి ట్రస్ట్ వారు ప్రారంభిస్తున్నారని, దానికి 50% నిధులు ట్రస్టు సమకూరుస్తుందని మిగతా 50 శాతం నిధులు తెలంగాణ ప్రభుత్వం భరించే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గార్ల దృష్టికి తీసుకొని వెళ్తానని ఆమె తెలిపారు, ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 25 లక్షల మంది బాలలకు పౌష్టిక ఆహారం అందుతుందని ఆమె తెలిపారు అదే విధంగా భద్రాచలం పుణ్యక్షేత్రం ప్రభావం కోల్పోతుందని భవిష్యత్తులో దేశం మొత్తం చర్చించుకునేలా అభివృద్ధి చేస్తామని ఆమె అన్నారు, ప్రపంచవ్యాప్తంగా 33 దేశాలలో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి సద్గురు మధుసూదన్ సాయిని ఆవిడ అభినందించారు అదేవిధంగా కార్యక్రమం నిర్వాహకులు వంగల శేషాద్రి ని మరియు వేణుమాధవ్ గొట్టిముక్కలని వారు ప్రత్యేకంగా అభినందించారు, కార్యక్రమ నిర్వాహకులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉప ప్రధానార్చకులు శ్రీ కోటి రామస్వరూపాచార్య కి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపి వేద ఆశీర్వచనం తీసుకున్నారు.



## ఐటీసీ బి.ఎం.ఎస్ ఆధ్వర్యంలో గురుకులం బాలికలకు ఎగ్జామ్ కిట్స్ అందజేత.



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 27/ అక్షరం న్యూస్ :**

ఐటీసీ భద్రాచలం మహిళా సమితి (బి.ఎం.ఎస్ ) ఆధ్వర్యంలో స్థానిక గిరిజన గురుకులంలో ఇంటర్, టెన్త్ పరీక్షలకు హాజరయ్యే దాదాపు 725 మంది బాలికలకు ఎగ్జామ్ కిట్ ( ఫ్యాడ్, పెన్స్, స్కెచ్ పెన్స్, రబ్బర్, స్కేల్, పౌచ్ ) అందజేశారు.ఈ సందర్భంగా బిఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ టి.సునీత మెహంతి, రేష్మ శర్మ, ప్రతిభ మనోజ్ లు మాట్లాడుతూ...భద్రాచలం గిరిజన గురుకులం బాలికలు అన్నీ రంగాలలో రానించటం తమను ఎంతగానో ఆకట్టుకుందని అందుకే గిరిజన పిల్లలను ప్రోత్సహించేందుకు ఎగ్జామ్ కిట్స్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం పిల్లలు సద్వినియోగం చేసుకొని ఇంటర్, టెన్త్ పరిక్షలలో చక్కని మార్కు లు సాదించాలని తెలిపారు.భద్రాచలం గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ ఎం. దేవదాస్ మాట్లాడుతూ...తమ పిల్లలను ప్రోత్సహిస్తూ ఎంతగానో ఉపయోగపడే పరీక్షలకు సంబంధించిన కిట్లను ఐటిసి బిఎంఎస్ నిర్వాహకులు అందజేయటం అభినందనీయమని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల అధ్యాపకులు, టీచర్స్, నాన్ టీచింగ్ స్టాప్, బిఎంఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కల్పవృక్ష నారసింహస్వామికి ముడుపులు చెల్లించుకున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబం

**పల్లెలన్నీ కల్పవృక్ష నారసింహుని దర్శనం కొరకు క్యూ కడుతున్న వైనం కోరికొలిస్తే కోరిక తీరినట్లేనని బారులు తీరుతున్న భక్తులు**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి27/ అక్షరం న్యూస్ :**

భద్రాద్రిలో కొలువై ఉన్న కల్పవృక్ష నారసింహస్వామి కోరిన కోర్కెలు తీరుస్తున్నాడని నమ్మి ముడుపు కడితే రక్షణ ఇచ్చి కాపాడుతూ ఆర్తజన రక్షకుడుగా నిలిచే దైవం కల్ప వృక్ష నారసింహుడని భక్తుల నమ్మకం. ఏనోట విన్నా కల్పవృక్ష నారసింహుని దివ్య లీలల గురించే స్వామివారి లీలలు అమోఘం అద్భుతం అంటూ పరవశించి పోతున్న భక్తులు.ఇక్కడ ముడుపులు కడితే కోరికలు నెరవేరతాయని భక్తుల విశ్వాసం ఒకవైపు మేడారం జాతరకు వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు ఎంతో మంది భక్తులు స్వామివారికి ముడుపులు చెల్లించి తరిస్తున్నారు.ప్రతి నిత్యం భక్తుల రాకతో కిటకిటలాడుతున్న కల్పవృక్ష నారసింహ సన్నిధిని ఈరోజు వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు దర్శనం చేసుకొని ముడుపులు కట్టుకోవడం జరిగినది.కల్పవృక్ష నారసింహ ఆశ్రమం నిర్వాహకులు డా కృష్ణ చైతన్య స్వామి ప్రత్యేక పూజలు చేసి నృసింహ రక్ష మరియు సాలగ్రామ తీర్థాన్ని అందజేశారు. ఆర్థిక పరిస్థితి, కుటుంబ సమస్యలు, విద్య, ఉద్యోగం కొరకు ప్రతినిత్యం భక్తులు ముడుపులు కట్టుకోవడం ఇక్కడ విశేషం.

## ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అండగా ఉండాలి - అల్లాడి జయరాజ్




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 27/ అక్షరం న్యూస్ : దళిత ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఏఎంసీ కాలనీలో నిర్వహించటం జరిగింది. ఈ సమావేశం దాసరి శాంతయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించటం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు అల్లాడి జయరాజు పాల్గొని మాట్లాడుతూ..... గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో జరగని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే పలు గ్రామాలలో అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేశారని, వరదల వల్ల నష్టపోతున్న ముంపు ప్రాంతాల కాలనీల కు శాశ్వత పరిష్కారంగా కరకట్ట అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని, భద్రాచలం మండల అభివృద్ధి కోసం ముందడుగు వేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుంచేందుకు శ్రమిస్తుందని, మహిళలకు ఉచిత ప్రయాణంతోపాటు, 500 రూపాయలకే గ్యాస్ ఇచ్చే పథకం అమలు చేసేందుకు అవసరమైన కసరత్ పూర్తి చేసిందని ఆయన సందర్భంగా చెప్పారు. గతంలో ఉన్న డబల్ బెడ్ రూము ఇల్లు కూడా ఇందిరమ్మ ఇల్లులాగా ప్రతి నిరుపేద కుటుంబానికి అందించాలని ఉద్దేశంతో ముందుకెళ్లాలని ఆశిస్తున్నామని, గత ప్రభుత్వంలో నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరలేదని, కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత అయినా ఇందిరమ్మ ఇల్లలా అర్హులైన పత్తి పేద కుటుంబానికి డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని, ఎస్సీ ,ఎస్టీ ,బిసి, మైనార్టీ పేద లందరికీ కూడా అందేలా చొరవ చూపాలని. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీకటి దశమి బాబు, కనకరాజు, మురికి శీను ,కొంగ సాగర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి పర్యటను విజయవంతం చేయాలి.

**జడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్.**

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్ :/**



తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం తిరుమలాయపాలెం మండలంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మండల జెడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్ గారు తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటన విజయవంతం చేయాలని కోరారు

# గిరిజన కార్మికుల ఆకలి బాధను తీర్చండి

**18 నెలల వేతన బకాయిలు చెల్లించండి నిరవధిక సమ్మె ప్రారంభం**

**సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి**




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 27/ అక్షరం న్యూస్ :**
గిరిజన సంక్షేమ శాఖ కళాశాల అనుబంధ హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు రావలసిన 18 నెలల వేతన బకాయిలు చెల్లించాలని గిరిజన కార్మికుల ఆకలి బాధలు తీర్చండి అంటూ నిరవధికసమ్మె చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జోక్యంచేసుకునివేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి డిమాండ్ చేశారు.భద్రాచలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మెప్రారంభించి మాట్లాడారు. పోస్టుమెట్రిక్ హాస్టల్స్ ఔట్సోర్సింగ్ వర్కర్లు మరియు ఆశ్రమ పాఠశాలల ఐదు నెలల వేతన బకాయిల సమ్మెచేస్తున్నారు. 18 నెలలు వేతనాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని సీఐటీయూ తెలిపింది.ప్రభుత్వం దృష్టికి సమస్యలను ఎన్నిసార్లు తీసుకెళ్లిన స్పందించలేదన్నారు. ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉన్న వేతనాల చెక్కును వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. డైలీ వేజ్ వర్కర్లకు రావలసిన ఐదు నెలల జీతాలు ఇవ్వాలని కోరారు వేతనాల సమస్యను పరిష్కారం చేయకపోతే ఫిబ్రవరి 27వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తామని మంత్రి దృష్టికి తీసుకెళ్లిన స్పందించలేదని సీఐటీయూ విమర్శించింది. ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్నాయని ఇప్పటికైన వేతనాలు కార్మికుల అకౌంట్లో జమ చేయాలని సీఐటీయూ డిమాండ్ చేశారు. జీతం లేకుండా ఎలా బతకాలో ప్రభుత్వం సమాధానం చెప్పాలని సిఐటియు కోరింది సమస్య పరిష్కారం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రభుత్వం అధికారులు కార్మికుల సమస్యలు అంటే చులకన భావంతో ఉన్నారని పేర్కొన్నారు ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి నెలలోనే పదో తరగతి పరీక్షలు ఉన్నాయని ప్రభుత్వం మా సమస్యలు పట్టించుకోవట్లేదు కాబట్టే సమ్మె చేయటం తప్ప మరొక మార్గం లేదని సిఐటియు పేర్కొన్నది 12,500 ఉన్న జీతాన్ని 9 వేలకు తగ్గించాలని ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండదని సిఐటియు పేర్కొన్నది డైలీ వేజ్ వర్కర్లకు 2023 జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు సర్కులర్ అమలు చేసి వేతనాలు పెంచాలని ఏరియర్స్ తో సహా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ పనిచేస్తున్న కార్మికులకు లో క్యాటరింగ్ ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా జీతాలు ఇవ్వాలని సిఐటియు డిమాండ్ చేసింది సమస్యల పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతంచేస్తామని సీఐటీయూ హెచ్చరించింది.సమ్మెకు ప్రభుత్వం అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందని సిఐటియు పేర్కొన్నది. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగరాజు,హాస్టల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్ ,నాయకులు రామారావు,సుభద్ర ,శ్యామల,నాగమణి ఆదిలక్ష్మి,కాంతమ్మ, దర్మమ్మ,రామయ్య,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు పెన్నుల పంపిణీ

**-పంపిణీ చేసిన మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ**






**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్):**
గిఫ్ట్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు, పెన్నులు సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి పంపిణీ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా మన ఊరు మనబడి కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వ పాఠశాల విద్య వ్యవస్థలో ఒకటవ తరగతి నుండి ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టి పిల్లలకు మౌలిక వసతులు కల్పించడం కోసం ప్రత్యేక నిధులు వెచ్చించి విద్యా వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుత శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు గత ప్రభుత్వ హయాంలో గిఫ్ట్ ఏ స్మైల్ తెలంగాణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులను పంపిణీ చేస్తున్నారని అందులో భాగంగా సిరిసిల్ల పట్టణంలో దాదాపు 827 మంది విద్యార్థులకు శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు పరీక్ష ప్యాడ్ లను మరియు పెన్నులను అందించేలా అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. విద్యార్థుల జీవితంలో పదవ తరగతి వారి భవిష్యత్తును నిర్ణయించేదిగా ఉంటుందని ఎవరూ కూడ ఉన్న ఈ కాస్త సమయాన్ని వృధా చేయకుండా ఆటలు, పండగలు, ఫోన్ చూడడం వంటి మొదలగు అన్ని విషయాలను పక్కనపెట్టి కేవలం చదువు మీద శ్రద్ధతో బాగా చదువుకొని అత్యధిక మార్కులు సాధించి మన ఊరుకు మీరు చదువుతున్న పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మీ ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటీ నరసింహారావు, జిల్లా గ్రంథాలయ శాఖ మాజీ అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య, బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, కౌన్సిలర్ వెల్దండి దేవదాస్, గెంటియాల శ్రీనివాస్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన రవి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి హరీష్ , శ్యామల శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీతా నగర్, శివనగర్, వెంకంపేట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు మానాల అరుణ్ కుమార్, విద్యార్థి విభాగం నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు ఖుర్ఆన్ వెబెసైట్ ను ఆవిష్కరించిన తెలంగాణ స్టేట్ ప్రసిడెంట్ డాక్టర్ : ఖాలిద్



**హైదరాబాద్/చార్మినార్/ ఫిబ్రవరి.27 /అక్షరం న్యూస్**
ఖుర్ఆన్ అరబీ పారాయణం, తెలుగు అనువాదాన్ని వినేందుకు దివ్యఖుర్ఆన్ వెబ్ సైట్ ను జమాఅతె ఇస్లామీహింద్ జాతీయ ఉఫాధ్యక్షులు మలిక్ మోతసిమ్ ఖాన్, ఆ సంస్థ తెలంగాణ స్టేట్ ప్రసిడెంట్ డాక్టర్ ఖాలిద్ ముబష్షిర్ తో కలిసి ఆవిష్కరించారు. అరబీ చాప్టర్ల వారీగా ఖుర్ఆన్ చదువుకుంటూ, వినేలా రూపొందించిన ఈ వెబ్ సైట్ ను తెలుగు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మలిక్ మోతసిమ్ అన్నారు. ఖుర్ఆన్ అనువాదాన్ని వినడం ద్వారా నిత్యజీవితంలో ఎన్నో సమస్యలకు పరిష్కారాన్ని వెతుక్కోవచ్చని డాక్టర్ ఖాలిద్ ముబష్షిర్ అన్నారు. త్వరలో మొబైల్ యాప్ లోనూ అందుబాటులోకి తీసుకురానున్నామని ఆయన చెప్పారు. ఈ ఆవిష్కరణ సభ ఛత్తాబజార్లోని ఇస్లామిక్ సెంటర్లో జరిగింది.

## మహిళ హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.27/ అక్షరం లీగల్ న్యూస్**
మహిళ హత్య కేసు లో జీవితఖైదు విదిస్తూ కొత్తగూడెం ప్రధాన జిల్లా న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు.వివరాల ప్రకారం చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డు కాలనీ పక్కన కాళీ స్థలంలో టెంపరరీ ఇంటి గదిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం పడి ఉన్నదని ఫోన్లో వచ్చిన ఫిర్యాదు మేరకు చుంచుపల్లి విఆర్వో వెళ్లి చూడగా మహిళ చనిపోయి నేల పై పడి ఉండడాన్ని చూసి అప్పటి ఇన్స్పెక్టర్ టి. కరుణాకర్ కు పిర్యాదు చేయగా ,కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేసి ఇన్స్పెక్టర్ కరుణాకర్ ఛార్జ్ షీట్ కోర్ట్ లో దాఖాలు చేశారు. కోర్టు లో 19 మంది సాక్షులను విచారించారు. అలియా, కోటయ్య ల పై నేరం రుజువు అయినదని, కోర్ట్ లో ఇద్దరికి జీవిత ఖైదు, ఇద్దరికి చేరి వేయి రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసెక్యూటర్ మీర్జా ఫీరదౌసి నిర్వహించారు. లైజన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ (హెచ్.సి.)ఏ. లచ్చు లు సహకరించారు

## పాక్సో కేసులో వ్యక్తికి కఠిన కారగార శిక్ష

**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ఫిబ్రవరి.27 అక్షరం లీగల్ న్యూస్**
పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి (స్పెషల్ జడ్జి పోక్సో ) డాక్టర్ ఎమ్. శ్యామ్ శ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. మణుగూరు సర్వేంటు క్వార్టర్ కు చెందిన మైనర్ బాలిక పై సంతోష్ నగర్ మోతుకూరి వెంకటేశ్వర్లు 15-02-2021న అసభ్యంగా ప్రవర్తించుటకు ప్రయత్నం చేశాడని, మోతుకూరి వెంకటేశ్వర్లు అల్లుడు కొత్తూరి సందీప్ అసభ్యకరంగా తిట్టాడని మణుగూరు పి. ఎస్. లో మైనరు బాలిక పిర్యాదు చేయగా అప్పటి ఇన్స్పెక్టర్ ఆర్. భానుప్రకాష్ కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు అనంతరం కోర్టు లో చార్జ్ షీట్ దాఖాలు చేశారు. కోర్ట్ లో తొమ్మిది మంది సాక్షులను విచారించారు. మోతుకూరి వెంకటేశ్వర్లు పై నేర%శీ% రుజువు కాగా, మోతుకూరి వేంకటేశ్వర్లు కు భారత శిక్షాస్మృతి 506 ప్రకారం 6నెలలు, 5000/- జరిమానా మరియు 354-ఏ ప్రకారం ,ఒక సంవత్సరము కఠిన కారాగార శిక్ష 5,000/- రూపాయల మొత్తం పది వేల రూపాయలు జరిమాన వీదిస్తూ తీర్పు చెప్పారు, రెండు శిక్ష లు ఏక కాలంలో అనుభవించాలని తీర్పు చెప్పారు. మోతుకూరి వెంకటేశ్వర్లు అల్లుడు కొత్తూరి సందీప్ పై నేరం రుజువు కాలేదని కేసు కోట్టివేశారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ నిర్వహించారు. కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎమ్. హరిగోపాల్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ కోర్టు పిసి ఎమ్. అశోక్ లు సహకరి%శీ%చారు.

## బంజార సమాజాన్ని సంఘటిత పర్చిన సద్గురు సేవాలాల్ మహరాజ్

- మార్చి 1న జరిగే సేవాలాల్ జయంతి వేడుకలను తరలిరావాలి
-ఉత్సవ కమిటి కన్వీనర్ భూక్యా శ్రీనివాస్
-జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రచార కరపత్రాల ఆవిష్కరణ




**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఫిబ్రవరి.27/ అక్షరం న్యూస్ :**
మార్చి 1వ తేదీన లక్ష్మీదేవిపల్లి మండలం లాలూతండా గ్రామ పంచాయతీ, బోరింగ్ తండా హనుమాన్ గుడి ఆవరణలో కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి సదుర్గరు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జయంతి వేడుకల ప్రచార కరపత్రాలను ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా కమిటి కన్వీనర్, తెలంగాణ గిరిజన నమాఖ్య, భద్రాది జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ బంజార సమాజాన్ని సంఘటిత పర్చడానికి, స్వాభిమానంతో జీవింపచేయడానికి సేవాలాల్ ఎనలేని కృషి చేశారని, సమాజహితమం కోసం దేశమంతా పర్యటించి బంజారా సమాజంతోపాటు పేద వర్గాలను జాగృతం చేశారన్నారు. బంజారాలు చెడు మార్గంలో వెల్లకుండా ఉన్నతమైన జీవితం గడిపేలో కృషి చేసిన సేవాలాల్ సెవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించడానికి శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగానే కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి ఉత్సవాలను మార్చి 1న బోరింగ్తండా గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, బంజారాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనింగ్ కమిటి సభ్యులు నూనావత్ గోవింద్, జర్పుల ఉపేందర్, జి.నగేష్ సంపత్కుమార్, రవిప్రసాద్, బాలకృష్ణ, రాములు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ సిబ్బంది అధ్వర్యంలో 2 కే రన్ నిర్వహణ

**.లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్**

**పెద్దపల్లి , ప్రతినిధి ఫిబ్రవరి- 27 అక్షరం న్యూస్**
ఆర్థిక అక్షరాస్యత వీక్ 2024లో భాగంగా మంగళవారం పెద్దపల్లిలో 2 కే రన్/వాక్- థాన్ అమర్ నగర్ నుండి అయ్యప్ప టెంపుల్ వరకు ర్యాలీ నిర్వహించటం జరిగిందని లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ తెలిపారు. అనంతరం పెద్దపల్లి లోని గర్ల్స్ హై స్కూల్ లో బ్యాంకర్లు పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తండ్రి మల్లయ్యకు నివాళులర్పించిన మాజీ మంత్రి కొప్పుల,మాజీ ఎమ్మెల్యే సోమారపు.







**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 27/అక్షరం న్యూస్:**
రామగుండం మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తండ్రి కోరుకంటి మల్లయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు.రాష్ట్ర మజీ మంత్రి కోప్పుల ఈశ్వర్,మాజీ శాసనసభ్యులు సోమారపు సత్యనారాయణ మల్లయ్య బౌతిక కాయానికి నివాళులు అర్పించి కోరుకంటి చందర్ ని ఓదార్చారు.మల్లయ్య అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## మార్చి 4న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**జెడ్పీ సిఈఓ. కె.నరేందర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -27 అక్షరం న్యూస్**
మార్చి 4న సోమవారం రోజున జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించ నున్నట్లు జెడ్పీ సి.ఈ.ఓ. - కె.నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 4న మధ్యాహ్నం 2 గంటలకు రామగుండం ఎన్.టి.పి.సి. మిలీనియం హాల్ నందు నిర్వహించు జెడ్పీ సర్వసభ్య సమావేశానికి గౌరవ సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జెడ్పీ సి.ఈ.ఓ. ఆ ప్రకటనలో కోరారు.


## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో స్వీప్ ట్రైనింగ్ క్యాంపస్ అంబాసిడర్స్ ప్రోగ్రాం




**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్**
స్థానిక గాయత్రి డిగ్రీ %డ% పీజీ కళాశాలలో పెద్దపల్లి ఎమ్మార్వో పి.రాజ కుమార్ మరియు ఆర్ ఐ నవీన్ రావు స్వీప్ ట్రైనింగ్ క్యాంపస్ అంబాసిడర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్వో మాట్లాడుతూ యువతకు ఓటు పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని 18 సంవత్సరాలు దాటిన ప్రతి విద్యార్థి ఓటును నమోదు చేసుకోవాలని సూచిస్తూ ఓటరు నమోదు నిరంతర ప్రక్రియను తెలియజేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కులం,మతం, జాతి, డబ్బు, మద్యం లకు ప్రలోభ పడకుండా నిర్భయంగా తన భవిష్యత్తుకు తోడ్పడే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఓటు హక్కును వినియోగించుకోవాలని, మరియు మన భవిష్యత్తును నిర్ణయించేది ప్రభుత్వమే అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపల్ జే.రవీందర్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.


## బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో శ్రీనివాసులు





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 27:**
రఘునాథపల్లి ఎంపీడీవోగా గార్లపాటి శ్రీనివాసులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇం తకు ముందు ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన ఎండి.హషీం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్)కు బదిలీ కాగా, ఆయన స్థానంలో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల ఎంపిడీవోగా పని చేస్తున్న గార్లపాటి శ్రీనివాసులు ఇక్కడికి బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో కృషి చేసా నని, అందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో శ్రీనివాసులుకు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు కనకం విజయ్ కుమార్, సంఘం మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్, మునిపట్ల భాస్కర్, నోముల సాయిబాబు, కవిత, శ్రీలత, మౌనిక, శివాజీ. రాజీవ్. రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు

## పాముకాటుకు గురై వ్యక్తి మృతి..



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని వెంగన్నపేట గ్రామానికి చెందిన కొనకంచి విజయ్ కుమార్ (యాకోబు 51) పాముకాటుకు గురయ్యాడు. ఇంటి వద్ద పాముకాటుకు గురికావడంతో వెంటనే కల్లూరు ఆసుపత్రికి తరలించగా అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. అక్కడ పరిస్థితి విషమించటంతో మృతి చెందారు. మృతునికి భార్య స్వరూప, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన ఆకస్మిక మృతితో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. మాటల్లో ఆప్యాయత, ఊరిలో మంచి వ్యక్తిత్వం కనపరుస్తు తన కుటుంబాన్ని పోసించుకుంటు తనుకున్నదనిలో సంతృప్తిగా జివించగలిగే మృదుస్వవాబి. పిల్లలు ఉద్యోగాలు చేసి తనకు తోడుగా ఉండే సమయానికి కానరాని లోకాలకు వెళ్లిపోయాడంతో కుటుంబ సభ్యుల రోదనలు కన్నీరు తెప్పిస్తున్నాయి. ఒక రైతుగా, ఊరిలో మంచి వ్యక్తిగా భార్య, పిల్లలకు మంచి ఇంటి యజమానిగ తనలో ఎటు వంటి మచ్చ లేకుండా జీవించ గలిగిన విజయ కుమార్ మృతి ఎంతో బాధకరం అని గ్రామంలో పెద్దలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు.

# త్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**-యువత చేతిలోనే దేశ భవిష్యత్తు.**
**-త్రినిటీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఛైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి**
**-విలువలతో జీవించాలి**
**-త్రినిటీలో ఘనంగా పట్టభద్రుల దినోత్సవం**

**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్**

దేశ భవిష్యత్తు పురోగతి అంతా యువత చేతిలోనే ఉందని గౌరవ త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారులి.ఈరోజు జిల్లా కేంద్రం పెద్దపెల్లి లో స్థానిక త్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన పట్టాభద్రుల దినోత్సవానికి త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి దాసరి ప్రశాంత్ రెడ్డి ,జేఎన్టీయూ కళాశాల జగిత్యాల్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి, ఆచార్య సతీష్, డాక్టర్ పుల్ల సమ్మయ్య ఎస్సార్ యూనివర్సిటీ రీసెర్చ్ డైరెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు విద్యార్థులు సమర్థవంతమైన సూచనలు సలహాలు అందించారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువత దేశం కోసం పనిచేయాలన్నారు, ఇంజనీరింగ్ డిగ్రీ పట్టా చేతికి అందడంతో ఎవరికి వారే మార్గదర్శకులుగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు, భవిష్యత్తులో అవకాశాలు మరింత మెరుగుపడతాయని వాటిని పూర్తిస్థాయిలో అందుపుచ్చుకోవాలన్నారు, ఏ ఏ పని చేసిన సమర్థత కీలకమని నొక్కి చెప్పారు మీలాంటి యువత నాయకత్వం వహించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు ఉన్నత కళలు కానీ వాటిని సహకారం చేసుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఉద్బోధించారు, ఉద్యోగం బతుకుదెరువు కె అన్నట్టుగా కాకుండా పూర్తి సంతృప్తితో బాధ్యతతో నిర్వహిస్తే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు, డిగ్రీలు సాధించిన విద్యార్థులు సహకారాత్మక కృషి కోణంలో ముందుకు సాగాలన్నారు, వ్యక్తిగత కుటుంబ ఉద్యోగ బాధ్యతలను విస్మరించకూడదని



హితవు పలికారు, జీవితం పరుగు పందెం లాంటిదని పడి లేచే కెరటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు వెండి పథకాలు డిగ్రీ పట్టాలు ఉత్తీర్ణులైన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ ఈవో సురేష్, రాజిరెడ్డి, డాక్టర్ నటరాజన్, డాక్టర్ ఆరిఫ్, స్వాతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు చేయడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ దేవిడ్**



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ ఫిబ్రవరి, 27.**

పొదుపు చేయడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ దేవిడ్ సూచించారు. భారతీయ రిజర్వు బ్యాంక్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల ర్యాలీని అదనపు కలెక్టర్ దేవిడ్ మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో 2కే రన్ ను లీడ్ బ్యాంకు మేనేజర్ ఆర్ సత్యనారాయణ మూర్తి తో కలిసి పాల్గొన్నారు.జూనియర్ కాలేజీ నుండి ర్యాలీ ఎమ్మార్వో ఆఫీస్ వరకు కొనసాగింది.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... పొదుపు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, జీవన గమనంలో ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలన్నారు. పొదుపు ఆవశ్యకత గురించి తెలియజేస్తూ కుటుంబ సభ్యులందరికీ అలవాటుగా మార్చాలని అలాగే సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అనంతరం లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ... బ్యాంకులలో పలు పొదుపు పథకాల గురించి తెలిపారు.ఈ ర్యాలీలో బ్యాంకు ఉద్యోగులు పాల్గొనగా సుమారుగా 100 మంది యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 27:**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో హైదరాబాద్ కు చెందిన తరిగొప్పులు సుధాకర్ ను జిల్లా కోర్టు సెకెండ్ క్లాస్ న్యాయాధికారి(మెజిస్ట్రేట్) వెంకట్రామ నర్సయ్య మంగళవారం ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించారు. రఘునాథపల్లిలోని జాతీయ రహదారిపై మద్యం సేవించి వాహనం నడుపుతున్న తరిగొప్పుల సుధాకర్ ను రఘు నాథపల్లి ఎస్ఐ సిహెచ్.రఘుపతి అదుపులోకి తీసుకోని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయగా, కోర్టు కానిస్టేబుల్ బండి నాగరాజు జిల్లా కోర్టు సెకండ్ క్లాస్ న్యాయాధికారి ముందు హాజరుపర్చారు

## త్రాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ వనరులు అందుబాటులోకి తెచ్చుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ దేవిడ్**




**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ ఫిబ్రవరి,27.**

త్రాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ వనరులను అందుబాటులో తెచ్చుకోవాలని అదనపు కలెక్టర్ దేవిడ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పంచాయతీ, మున్సిపల్ అధికారులు, నీటిపారుదల ఇంజనీరింగ్, మిషన్ భగీరథ అధికారులతో అదనపు కలెక్టర్ వేసవిలో వచ్చే త్రాగునీటి కొరతపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...త్రాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ వనరులను అందుబాటులో తెచ్చుకోవాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.తక్షణం జిల్లాలోని బోర్ల పనితీరుపై నివేదికలు ఇవ్వాలన్నారు.చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు.గతంలో గ్రామాలలో వినియోగించిన త్రాగునీటి వనరులను తక్షణమే పునరుద్ధరించాలన్నారు.ప్రయివేటు మంచినీటి బావులను గుర్తించాలని త్రాగునీటికి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.నీటిపారుదల అధికారులు సేద్యంకంటే త్రాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు సాగునీరు వృధా కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.సాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.మున్సిపాలిటీలు, పంచాయతీ లలో పైపులైన్లు లీకేజీలను గుర్తించి నీరు వృదాకాకుండా సత్వరమే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో జడ్పి సి.ఈ.ఓ.రమాదేవి, సి.పి.ఓ.సుబ్బారావు, ఇరిగేషన్ ఈఈ సమ్మిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ ఖదీర్ కుటుంబాన్ని పరామర్శించిన డా.చిరుమిల్ల రాకేష్

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన టీఎన్జీవో మాజీ జనరల్ సెక్రెటరీ హమీద్ సోదరుడు మహ్మద్ అబ్దుల్ ఖదీర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ మాజీ చైర్మన్ డా.చిరుమిల్ల రాకేష్ కుమార్ వారి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల సురేందర్ మున్సిపల్ కౌన్సిలర్ సాబీర్ ఖాన్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు కుంభం సంతోష్ బండి సతీష్ జయప్రకాష్ ఆనంద్ తదితరులు ఉన్నారు



## వైరా మున్సిపాలిటీలో రాష్ట్రంలోనే అధిక ఇంటి పన్నులు.

**98 లక్షల నుంచి మూడు కోట్ల రూపాయలు కు టార్గెట్ పెంచిన ప్రభుత్వం..**
**ప్రజలపై ఇంటి పన్నులు భారం తగ్గించాలి**
**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు**



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రం లోనే వైరా మున్సిపాలిటీ లో ఇంటి పన్నులు భారం ఎక్కువ ఉందని ప్రజలపై ఇంటి పన్నులు భారం తగ్గించాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీ 98 లక్షల రూపాయలు నుంచి 3 కోట్ల రూపాయలు పన్నులు టార్గెట్ నిర్ణయం ఎలా చేశారు అని ప్రశ్నించారు, ఇంటి పన్నులు చూసి ప్రజలకు గుండె పోటు వస్తుంది అని అన్నారు, ఒకే మాదిరిగా ఉన్న నివాసాలకు 500 నుంచి 5000 వరకు బ్రహ్మణపల్లి బోడేపూడి కాలనీ, గండగలపాడు, లాలాపురం నిరుపేదలు నివాస గృహాలలో కొన్ని కుటుంబాలు కు ఐదు వేల రూపాయలు నుంచి పది వేల రూపాయలు ఇంటి పన్నులు జెనరేట్ అయింది అని గత సంవత్సరం ఇంటి పన్నులు చెల్లించిన వారికి కూడా అదనపు చార్జీలు భారం వేస్తున్నారు అని రాంబాబు తెలిపారు. వైరా మున్సిపాలిటీ 2018 లో నూతనంగా ఏర్పడిన సమయంలో ఐదు సంవత్సరాలు ఇంటి పన్నులు పెరగవు, అదనపు భారం ఉండదని ప్రభుత్వం ప్రకటించి నేడు ప్రభుత్వం ఇష్టానుసారంగా పన్నులు భారం ప్రజలపై వేయడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు పాల్గొన్నారు.

## నేడు తల్లాడలో డాక్టర్ మట్టా దయానంద్ చేతులమీదుగా రవి ఆటోమొబైల్స్ షాపు ప్రారంభం...

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్)**

తల్లాడ పట్టణంలోని కొత్తగూడెం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రవి ఆటోమొబైల్స్ షాపును కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గం నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ చేతుల మీదుగా ఈనెల 28వ తేదీన ఉదయం 9:30 గంటలకు ప్రారంభం చేస్తున్నట్లు షాపు నిర్వాహకులు కటికి కాంతారావు తెలిపారు. షాపులో ఆటోమొబైల్స్ కు సంబంధించిన అన్ని పరికరాలు సరసమైన ధరలకు లభిస్తాయని వెల్లడించారు. కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రారంభ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన పేరుపేరునా తెలియజేశారు.

## ఛలో మిరిగొన్ పల్లి.. ఆల్ ఇండియా ఓబీసీ జాక్ మహా పాదయాత్ర కరపత్రం విడుదల




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి27:**

చలో మీరుగోనపల్లి ఆల్ ఇండియా ఓబిసి జాకు మహా పాదయాత్ర జయప్రదం చేయాలని ఆల్ ఇండియా ఓబిసి జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజక్క పిలుపునిచ్చారు.మండలంలో ని ఖిలాషా పూర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉద్యమం స్ఫూర్తితో మార్చి ఒకటి నుండి మహా పాదయాత్ర విజయవంతం చేయాలన్నారుఈ సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారము ఆ యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూస్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నా బీసీలు అన్ని రంగాల్లో వెనక బడ్డరని దీనికి కారణం చట్టసభల్లో జనాభా బీసీలకు రిజర్వేషన్లు లేకపోవడమే అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తెలంగాణ వ్యాప్తంగా బీసీలను చైతన్యం చేయడం కోసం మహా పాదయాత్రను చేపట్టమని బీసీలందరు ఈ మహా పాదయాత్రను జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఆలిండియా ఓబీసీ జాబ్ కార్యనిర్వాక సభ్యులు చింతకింది కుమారస్వామి, చాపర్తి కుమార్ గాడ్జె,సింగారపు అరుణ,తాటికొండ సద్గుణ,సంగెం స్వరూప, ఉప సర్పంచ్ అలిబెల్లి సుధాకర్, నాసగొని మల్లేషం, కావటి రమేష్ యాదవ్,మంద వెంకటస్వామి, శాగ అంజయ్య, అశోక్,నక్క శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సన్మాన సభకు మంత్రిని ఆహ్వానం పలికిన ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఫిబ్రవరి 27**



సన్మాన సభకు రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్కను లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు ఆహ్వానం పలికారు. వచ్చేనెల 3న జరిగే సన్మాన సభకు మంత్రి దనసరి అనసూయ సీతక్క కు ఆహ్వానం ను మంగళవారం హైదరాబాద్ సెక్రటేరియట్ మంత్రి కార్యాలయంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మార్చి 3వ తేదీన జరుగు సన్మాన సభకు ఆహ్వానించినట్లు తెలిపారు. అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ జిల్లా నుండి గెలుపొందిన ఎమ్మెల్యేలకు, ఇన్చార్జ్ మంత్రులకు సన్మాన సభ కార్యక్రమం ఉన్నందున పాకాల కొత్తగూడ, గంగారం మండలాలు మహబూబాబాద్ జిల్లాలో భాగం అయినందున ఎస్టి సామాజిక వర్గానికి చెందిన మంత్రి అయినందు న ఈ సన్మాన కార్యక్రమానికి రావాలని మర్యాదపూర్వకంగా మంత్రి దనసరి అనసూయ సీతక్క ని ఆహ్వాన పత్రిక అందజేసిన లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ పదవ వార్డ్ కౌన్సిలర్ భూక్య శ్రీను నాయక్ కలిసి ఆహ్వానం పలికినట్లు తెలిపారు.

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీర మోహన్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన సండ్ర,ఎమ్మెల్సీ జడ్పీ చైర్మన్



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్)**

తల్లాడ పట్టణం నారాయణపురం గ్రామానికి చెందిన బిఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డం. వీరమోహన్ రెడ్డి సోమవారం రాత్రి గృహప్రవేశం చేసి,ఈరోజు మంగళవారం సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకున్నారు. ఈ కార్యక్రమం కి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాత మధు, జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజ్ హాజరైనారు. వీరితో పాటు ఎంపీపీ దొడ్డ. శ్రీనివాసరావు,సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్,జడ్పీటీసీ దిరిసాల. ప్రమీల, మాజీ వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి. భద్ర రాజు, కల్లూరు మండల బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు. రామారావు,బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర. వెంకట లాల్, సెంట్రల్ బ్యాంక్ డిసిసిబి డైరెక్టర్ బోబోలు. లక్ష్మణ్ రావు,బి ఆర్ యస్ నాయకులు హరి క్రిష్ణ రెడ్డి, లక్కినేని. రఘు, కల్లూరు మండల సోషల్ మీడియా అధ్యక్షులు సిహెచ్. కిరణ్ కుమార్,సొసైటీ డైరెక్టర్ కంపా టి. జామలయ్య,కాంగ్రెస్ నాయకులు దగ్గుల. రఘుపతి రెడ్డి, కాప. సుధాకర్, గోవింద్. శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు అయిలూరి. సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు. మోహన్ రావు, గుంటుపల్లి. వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజాపాలనతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్**



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్)**

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ కొనిజర్ల మండల నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. నాటి వైయస్సార్ పాలనను మరిపించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉంటుందన్నారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు, ధరణిలో పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం, ప్రభుత్వ ఉద్యోగాల కల్పన తదితర పనులతో పాటు ఆరు గ్యారెంటీ హామీలను ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గతంలో అనేక హామీలు ఇచ్చి విస్మరించిందని, కాంగ్రెస్ పార్టీ వాటిని పరిష్కరిస్తుందని గుర్తు చేశారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంచి మెజారిటీతో రాష్ట్రంలో అధిక స్థానాలను గెలుపొందడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు.

## గుట్ట భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 27 :**

రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలోని గుట్ట స్థలం 351 సర్వే నంబర్ లోగల గుట్ట భూమిని ఆక్రమించుకుంటున్నందున అట్టి భూమిని కాపాడాలని వెల్ది గ్రామస్తులు తహసిల్దార్ యుగేందర్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చిలుముల రమణాకర్ అనే వ్యక్తికి ఒక గుంట స్థలం ఇంటినిర్మాణం కోసం గ్రామపంచాయతీ కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇదే అదునుగా చేసుకొని సుమారు 300 గజముల స్థలాన్ని కబ్జా చేసి ప్రహరి నిర్మించుకుంటున్నాడని గ్రామస్తులు తెలిపారు. ఇదేమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తే తమపై దుర్భాషలాడుతున్నారని అన్నారు. కావున రెవెన్యూ అధికారులు అతనికి ఉండవలసిన స్థలంలో హద్దులు ఏర్పాటు చేసి గుట్ట భూమి కబ్జా కాకుండా చూడాలని గ్రామస్తులు తహసిల్దార్ కు అందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వెల్ది గ్రామ మాజీ సర్పంచులు పెద్దగోని ఉప్పలయ్య గౌడ్, రాసముల్ల యాదగిరి, మాజీ ఎంపీటీసీ దున్నపోతుల సత్తయ్య, వార్డు సభ్యులు పెద్దగోని రాజు, ఎడ్ల బాలనర్సు, గ్రామస్తులు కోయడ యాదగిరి, జీడికంటి శ్రీనివాస్, ఎడ్ల సర్వేష్, సంకే నరసయ్య, ఎడ్ల బాలరాజు, గుడిపాటి రాజకుమార్, రాసమల్ల వెంకటేష్, రమేష్, మహాత్మ, ఎల్లస్వామి, చెరుకు శ్రీనివాస్, రాసమల్ల కొమురయ్య, వై శివశంకర్, ఆర్.మల్లేష్, నీలం రామాంజనేయులు, సంకే యాదయ్య, ఎల్లయ్య, ఎడ్ల అజయ్, రాసమల్ల రాజు, ఎడ్ల యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు పీవీ

**పీవీకి భారతరత్న ప్రకటించడం హర్షనీయం**
**పీవీ వారసులకు ఘన సన్మానం**
**తెలంగాణ కరణం నియోగి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బండారు రాంప్రసాద్ రావు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్):**

భారత దేశాన్ని సరళీకృత విధానాల ద్వారా ప్రపంచ దేశాలకు దీటుగా అభివృద్ధి చేసిన ఘనత మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి.నరసింహారావు కే దక్కుతుందని తెలంగాణ కరణం నియోగి బ్రాహ్మణ సంఘం అభిప్రాయపడింది.అధ్యక్షుడు బండారు రాంప్రసాద్ రావు ఆధ్వర్యంలో మహోన్నత వ్యక్తి పి.వి.కి భారత రత్న బిరుదు ప్రకటించినందున వంగరలో పి.వి.కుటుంబ సభ్యులకు సత్కార కార్యక్రమాలతో పాటు, నివాళి కార్యక్రమాలు ఆ సంస్థ ఏర్పాటు చేసింది.తెలంగాణ జిల్లాల నుండి హాజరయిన పి.వి.అభిమానుల ఉద్దేశించి పి.వి.సోదరుడు పి.వి.మనోహర్ రావు మాట్లాడుతూ పి.వి.కి మొదటి నుంచి గ్రామాభివృద్ధి పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేదని, నాడు వంగరకు కావలసిన కరెంటు, ఆసుపత్రి విషయంలో ఆయన చొరవ మరువరానిదని అన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారతరత్న ప్రకటించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ఎమ్మెల్సీ వాణీదేవి మాట్లాడుతూ పి.వి దేశానికి చేసిన సేవలను నేటితరం తెల్సుకునేందుకు వీలుగా పి.వి.పుట్టిన లక్నేపల్లి గ్రామంలో స్మారకాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం ఆయన శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన సంగతి గుర్తు చేశారు. పి.వి గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ పి.వి.కి భారతరత్న ప్రకటన వెలువడగానే వేలాదిమంది తమకు అభినందనలు తెలిపారని,ఆయనకు నివాళి పేరిట వంగరలో ఒక కార్యక్రమం నిర్వహించాలని తెలంగాణ కరణం బ్రాహ్మణ సంఘం సభ్యులు కోరగానే తాను దానకి ఆమోదం తెలిపి కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. నాన్న గారి పేరు మీద ఒక మ్యూజియం ఏర్పాటు చేసి దానిలో ఆయన వాడిన వస్తువులు భద్రపరచి రానున్న తరానికి వారి గురించి తెలియచేసే భాధ్యతలు తీసుకున్నామని తెలిపారు.ఈ సందర్భంగా పి.వి.తో ఉన్న అనుబంధాన్ని పి.వి.మనుమలు సుభాష్,రాఘవేంద్ర కాశ్యప్ వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్తలు నరేంద్ర,కె.వి.ప్రదీప్,మణిగండ్ల సీతయ్య గుప్తా, బక్షి శ్రీధర్ రావు,బంధువులు మదన్ మోహన్,శరత్,వామన్ రావు,సంతోష్ పాల్గొన్నారు.



# ప్రజాపాలన. సంక్షేమానికి అభయహస్తం




**హైదరాబాద్/తెలంగాణ బ్యూరో/ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్):** ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలకులు పని చేయాలి. ప్రజా సంక్షేమానికే పెద్దపీట వేయాలి. ప్రజా పాలనలో అందరూ కోరుకునేది కూడా ఇదే. ఆ దిశగానే సీఎం రేవంత్ రెడ్డి మొదటి నుంచి కృషి చేస్తున్నారనే చెప్పుకోవాలి. రేవంత్ రెడ్డి ప్రతి మాటలోనూ ఇది ప్రజా ప్రభుత్వం... ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం.. ఆ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా పాలన ఉంటుందంటూ పదే పదే చెప్తున్నారు. మాటల్లో కాదు... ఆచరణలోనూ ఇది సాధ్యం అనే విషయాన్ని తొలి బడ్జెట్లోనే చూపించారు. 6 గ్యారంటీల అమలే లక్ష్యంగా బడ్జెట్లో నిధుల కేటాయింపు జరిగింది.

**ప్రతిపక్షాల ప్రశంసలు పొందిన ఉచిత ప్రయాణం**

ప్రజా పాలనలో 6 గ్యారంటీలలో మొదటగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు అన్ని వర్గాల నుంచి ప్రశంసలు దక్కాయి. ప్రజల్లోకి అతి తక్కువ కాలంలోనే ఎక్కువగా రీచ్ అయింది. చివరకు ప్రతి పక్షాలు సైతం ఆ పథకాన్ని వ్యతిరేకించే పరిస్థితి లేదంటే ఎంత ప్రజాధారణ పొందిందో అర్థం చేసుకోవచ్చు. ఒకవైపు ప్రభుత్వం ఆర్టీసీని అన్ని రకాలుగా ఆదుకుంటూనే మరోవైపు ప్రజలకు సేవలు అందేలా చర్యలు చేపడుతుంది. దీంతోనే ఇప్పటి వరకు 15.21 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించగలిగారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రగతి చక్రానికి మరింత ఊతం ఇచ్చేలా రూ.535 కోట్లను చెల్లించడం జరిగింది. కొత్త ప్రభుత్వం వచ్చాక మరింత సౌకర్యంగా ఉండేలా మరో 100 బస్సులను కొత్తగా కొనడమే కాకుండా అందుబాటులోకి కూడా తెచ్చారు.

**పేదల సొంతింటి కల సాకారం..!**

పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ఈ ప్రభుత్వం చిత్త శుద్ధితో ముందుకు సాగుతున్నట్టుగానే బడ్జెట్లో కేటాయింపులున్నాయి. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలనే నిర్ణయం కచ్చితంగా అమలైతే రాష్ట్రంలో 4,16,500 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు రానున్నాయి. అందులో భాగంగానే బడ్జెట్ రూ.7,740 కోట్లను కేటాయించింది. మరోవైపు ఇంటి స్థలం ఉంటే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సాయం కూడా అందించనుంది. గృహజ్యోతి పథకానికి సైతం ప్రత్యేకంగా రూ.2.418 కోట్లను పద్దులో కేటాయించింది. 200 యూనిట్ల వరకు ఉచితంగా అందించే లక్ష్యంతో విద్యుత్ పథకాన్ని అమలు చేసేందుకు కేటాయింపులు జరిగాయి. గత బడ్జెట్ కంటే కూడా ఈ పథకం అమలు కోసం భారీగానే నిధుల కేటాయింపు జరిగింది.

**ఆసరా పింఛన్లు, ఆర్థిక సాయం షురూ..**

ఆసరా పింఛన్ల సొమ్మును పెంచడం, మహిళలకు నగదు సాయం అందించేందుకు కూడా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే బడ్జెట్ లోనూ కేటాయింపులు పెరిగాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థలకు రూ.40,080 కోట్లను కేటాయించింది. గత బడ్జెట్ కంటే రూ.8,654 కోట్లు అదనం. ప్రస్తుతం రాష్ట్రంలో సాధారణ పింఛను నెలకు రూ. 2,016, దివ్యాంగులకు రూ.3,016 చొప్పున చెల్లిస్తోంది. ఇందుకు ఏటా రూ.12వేల కోట్లు అవుతుంది. ఎన్నికల హామీ, గ్యారంటీల అమలులో భాగంగా ఆసరా పింఛన్లను రూ.4000, రూ.6000 చొప్పున ఇవ్వాల్సి ఉంది. అందుకే బడ్జెట్లోనూ దీనికి రూ.10వేల కోట్లు అదనంగా కేటాయింపులు జరిగాయి. మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం.అందించేందుకు కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందనే విషయం బడ్జెట్ కేటాయింపుతో స్పష్టం అవుతుంది.ఇందుకు ఏకంగా రూ.4500 కోట్లను కేటాయించడం జరిగింది. మొత్తంగా అంటే ఆసరా పింఛన్లు.మహిళలకు ఆర్థిక సాయం ఈ రెండింటికీ బడ్జెట్లో రూ.26,500 కోట్ల కేటాయింపులు జరిగాయి. అంటే ప్రభుత్వం వీటిని అమలు చేయడమే ఆలస్యం.

**ప్రజా సంక్షేమానికి పెద్దపీట...**

ఎన్నికల హామీలు, 6 గ్యారంటీలకే కాకుండా ఇతర ప్రాధాన్యత గల రంగాలకు సైతం బడ్జెట్ లో నిధులను భారీగానే కేటాయించడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ వర్గాల సంక్షేమానికి కూడా బడ్జెట్ లో పెద్దపీటనే వేసింది. ఎస్సీ రూ.21,874 కోట్లు, ఎస్టీరూ. 13,313కోట్లు, బీసీ రూ. 8వేల కోట్ల చొప్పున ఈ వర్గాలకు రూ. 45,449 కోట్లను కేటాయించింది.సంక్షేమానికే కాకుండా ఈ వర్గాల విద్య అభివృద్ధికి కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందనే విషయాన్ని బడ్జెట్ కేటాయింపుల్లో చూపించింది. రాష్ట్రంలో ఉన్న 1022 గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేవు..అరకొర సౌకర్యాలతో అద్దె భవనాల్లోనే సాగుతున్నాయి. విద్యార్థులకు ఆధునిక హంగులతో సొంత భవనాలను నిర్మించాలనే ప్రభుత్వం గొప్ప ఆలోచన చేసింది. ఇందుకు ఎస్సీ గురుకుల సొసైటీకి రూ. వెయ్యి కోట్లు, ఎస్టీ గురుకుల సొసైటీకి రూ. 250 కోట్లు, బీసీ గురుకుల సొసైటీకి రూ.1546 కోట్ల చొప్పున నిధులను కేటాయించడం జరిగింది. ఇవేకాకుండా ఆడ పిల్లల వివాహానికి అందించే సాయంకు కూడా బడ్జెట్ లో ఆయా సంక్షేమ శాఖలకు కేటాయింపులు జరిగాయి. గతంలో ఇచ్చే నగదు సాయంతో పాటు బంగారం కూడా హామీలలో ఉన్నాయి.

## మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు.



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ ఫిబ్రవరి 27**

. పురపాలక సంఘ పరిధిలో ఇలాంటి మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టన్నట్లు పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం పురపాలక సంఘ పరిధిలోని 16వ వార్డు పరిధిలోని ఏటిగడ్డ తండా సమీపంలో గల ఫిల్టర్ బెడ్ ను పురపాలక సంఘం చైర్మన్ వైద్యులు.పాల్వాయి రాంమోహన్ రెడ్డి కమిషనర్ నోముల రవీందర్ యాదవ్ కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్ట్యా పురపాలక సంఘ పరిధిలో ఇలాంటి మంచినీటి సమస్య తలెత్తకుండా ఉంటే ఎందుకు ముందస్తు చర్యలో భాగంగా పురపాలక సంఘ పరిధిలోని ఏటిగడ్డ తండాలో గల ఫిల్టర్ బెడ్లు సందర్శించి, ఫిల్టర్ బెడ్ వద్ద నీటి సరఫరాను, నీటి శుద్ధీకరణ, మోటార్ల పనితీరును పరిశీలించారు. మంచినీటి సరఫరా పై ఇంజనీరింగ్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సందర్శించిన వారిలో%ూజు% సురేష్ , నీటి సరఫరా సూపర్వైజర్లు రాంచంద్రు, సురేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు చక్కగా రాయడం అలవర్చుకోవాలి

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఫిబ్రవరి 27:**



విద్యార్థులు పుస్తక పఠనంతో పాటు చక్కని చేతి రాతతో మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశం సమృద్ధిగా ఉంటుందని ఖిలాషాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఏ.శ్రీనివాసులు అన్నారు. పాఠశాలల సం దర్శనలో భాగంగా ఖిలాషాపూర్ కాంప్లెక్స్ పరిధిలోని జాఫరగూడెం, మంగలిబండ తండ, సోమరాజ్ పల్లి ,ఎర్రగడ్డతండ, మం దేలగూడెం ప్రాథమిక పాఠశాలలను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టిక, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, విద్యార్థుల స్థితిగతులను అడి గితెలుసుకున్నారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సి ఆర్ పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ ప్రత్యేకాధికారిని సన్మానించిన గ్రామస్థులు



**జనగామ జిల్లా /రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 27:**

మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామ ప్రత్యేక అధికారిగా మంగళవారం బాధ్యతలు చేపట్టిన మండల పశు వైద్యాధికారి అశోక్ రెడ్డిని గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోకల శ్రీనివాస్, మేడిపల్లి నరేష్, ఎండి.గౌస్, మటూరి పోశెట్టి, సంపత్, దొరగోళ్ల యాదగిరి, నూనె ఉప్పలయ్య, సిహెచ్. నరేష్, యాకుబ్,కొండ అశోక్, మల్కపురం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీజీ విగ్రహం ధ్వంసంచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోళ్ల రాధాకృష్ణమూర్తి..**

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్)**



సిద్దిపేట మండలం బక్రీద్ చెప్పాలా గ్రామం లో జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడం చాలా బాధాకరమని గాంధేయవాదులు దీనిని ఖండించాలని గోళ్ల రాధాకృష్ణమూర్తి అన్నారు. భారతదేశ స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ పోషించిన పాత్ర ప్రపంచానికి ఆదర్శమని అలాంటి మహనీయుని పట్ల కొందరు దుండగులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం పట్ల ప్రజాస్వామ్యవాదుల మనోభావాలు దెబ్బతింటున్నాయని నిందితులపై అరకొర చర్య లవల్ల ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని కాబట్టి అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని కఠినమైన శిక్షలు విధించి భవిష్యత్తులో ఎవరు కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ఉండేటట్లు చూడాలని కోరారు . ఈ సందర్భంగా ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘ పాలకవర్గం కార్యవర్గం గుమ్మడవెల్లి శ్రీనివాస్ , మాసట్టి వరప్రసాద్ , దేవకి శ్రీనివాస్ , బోర్ల పుల్లారావు , గుంటుపల్లి దివాకర్ గుప్తా , రాయపూర్ రవికుమార్ , రాయపూడి జయరాం , ఎడమ కంటి రామారావు , విన్నమూరి వెంకట సుబ్బారావు , ఖాజా వెంకటేశ్వరరావు , ఊటూరి లక్ష్మీనరసింహారావు తదితరులు ఈ సంఘటన ను తీవ్రంగా ఖండించారు.

## చిన్నారిని ఆశీర్వదించినమాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 27 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన సుంకర నరేష్ – అనూష దంపతుల కుమారుడు మోక్షిత్ వీర మణికంఠ అన్న ప్రసన్న వేడుకకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై బాబుని ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ దొడ్డ. శ్రీనివాసరావు,జడ్పీటీసీ దిరిసాల. ప్రమీల,కల్లూరు బి. ఆర్. యస్ మండల అధ్యక్షులు పాలెపు. రామారావు,జోనల్ చైర్మన్ దిరిసాల. దాసురావు,మాజీ సర్పంచ్ కోసూరి. వెంకట నరసింహారావు,మాజీ ఉపసర్పంచ్ వజ్రాల. రామిరెడ్డి,బి. ఆర్. యస్ నాయకులు దొడ్డ. చిన్న శ్రీను, సుంకర. రోశయ్య, శ్రీను, రాజారావు, గొడ్ల. వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.




## 807 మంది లబ్ధిదారులకు స్థలాలు కేటాయించేలా చర్యలు వేగిరం చేయాలి

**పాత కొత్తగూడెం లోని లబ్ధిదారులకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన చైర్ పర్సన్**

**త్వరలో ఎమ్మెల్యే చేతుల మీద పంపిణీ మున్సిపల్ చైర్ పర్సన్ : కాపు సీతాలక్ష్మి**

**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ ఫిబ్రవరి.27/ అక్షరం న్యూస్**



807 మంది లబ్ధిదారులకు గతంలో పట్టాలు పంపిణీ చేసిన స్థలాలను ప్లాట్ నెంబరింగ్ వేసి లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు వేగిరం చేయాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి సూచించారు. ఈసందర్భంగా మంగళవారం పాత కొత్తగూడెం లో లబ్ధిదారులకు కేటాయించిన స్థలాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పరిశీలించారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అర్హులైన పేదలకు 75 గజాలను ఇవ్వాలని అందుకు అవసరమైన స్థలాన్ని మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు పాత కొత్తగూడెంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించి, కేటాయించిందని, అనంతరం జిల్లా కలెక్టర్ సమక్షంలో 38వార్డులకు చెందిన అర్హులైన 807 మంది లబ్ధిదారులను పారదర్శకంగా డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, కానీ ఇప్పటి వరకు వారికి స్థలం, ప్లాట్ నెంబర్ కేటాయించకపోవడంతో లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేశారని, ఈ విషయాన్ని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకువెల్లగా లబ్దిదారులకు కేటాయించిన స్థలం, ప్లాట్ నెంబర్ కేటాయించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని రెవిన్యూ, మున్సిపల్ అధికారులను ఇటీవల ఎమ్మెల్యే ఆదేశించారని, ఈ మేరకు మంగళవారం పాతకొత్తగూడెంలోని లబ్దిదారులకు కేటాయించిన స్థలాన్ని, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి, వారంరోజుల్లోగా హద్దులు ఏర్పాటు చేయాలని, ఎన్నికల కోడ్ రాకముందే అవసరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. త్వరలోనే కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తులమీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, ఎమ్మెల్యే చేతుల మీదుగానే లబ్దిదారులకు స్థల కేటాయింపు ప్లాట్ నెం పత్రాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. చైర్పర్సన్ వెంట మున్సిపల్ కౌన్సిలర్లు కేశంశెట్టి సుజాత, వేముల ప్రసాద్, బీఆర్ఎస్ నాయకుడు గుమ్మడెల్లి మెర్ల, విజయ్, మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్ స్వామి, టీపీఓ ప్రభాకర్, డీఈ రవికుమార్, ఏఈ రాము, తదితరులు ఉన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు సకల సౌకర్యాలు కల్పించిన ఎమ్మెల్యే, కలెక్టర్‌కి అభినందనలు.

**సింగరేణి ఎన్టిపిసి అధికార యంత్రంగానికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.**

**జాతర కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఈవో కాంత రెడ్డి.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 27/అక్షరం న్యూస్:**



ఈనెల 21 నుంచి 24 వరకు గోదావరిఖని గోదావరి బ్రిడ్జి సమీపంలో సమ్మక్క సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్,రామగుండం కార్పొరేషన్ మేయర్, కమిషనర్,డిప్యూటీ మేయర్,సింగరేణి యాజమాన్యా నికి,ఎన్టిపిసి యాజమాన్యానికి,అధికార యంత్రాంగా నికి కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతున్నట్లు సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి,ఆలయ ఈవో కాంత రెడ్డి లు తెలిపారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ కోసం సకల సౌకర్యాలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు ఘనంగా చేయాలని రామగుండం ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రామగుండం కార్పొరేషన్ మేయర్ కమిషనర్ డిప్యూటీ మేయర్ సింగరేణి జీఎం ఎన్టిపిసి అధికారులు ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు ఎలక్ట్రిసిటీ అధికారులు సంబంధిత విభాగాల శాఖల అధికార యంత్రాంగం తో సమీక్ష సమావేశం నిర్వహించి సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే గట్టిగా ఆదేశించడంతో ఈసారి ఏర్పాట్లన్నీ సౌకర్యాలని ఘనంగా కల్పించారని జాతరకు వచ్చే భక్తులు ఆనందం వ్యక్తం చేశారని అన్నారు.సింగరేణి యాజమాన్యం సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లలో 80 శాతం పనులు పూర్తి చేసిందని ఎన్టిపిసి యాజమాన్యం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సౌజన్యంతో ఎలక్ట్రికల్ శాఖతో సెంటర్ లైటింగ్ విద్యుత్ అలంకరణ ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా లైటింగ్ ఏర్పాటు చేశారని జాతర కమిటీ ఎండోమెంట్ కలిపి మహిళలు స్నానాలు చేసిన తర్వాత బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులు నిర్మించామని అన్నారు. ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్, జెసి ప్రత్యేక చొరవతతో సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ పనులు చకచకా జరిగాయి భక్తులు ఏర్పాట్లు చూసి చాలా ఆనందం వ్యక్తం చేశారని, అన్నారు. జాతరకు భక్తులు భక్తులు సమర్పించుకున్న కానుకలు ఉండే లెక్కింపులు టెండర్ల ద్వారా వచ్చిన ఆదాయాన్ని వెల్లడించారు.సుమారు 48 లక్షల 80 వేల ఆదాయం వచ్చిందని ఈవో తెలిపారు. జాతర ఘనంగా జరగడానికి సహకరించిన ఎమ్మెల్యేకు జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రామగుండం కార్పొరేషన్ మేయర్ డిప్యూటీ మేయర్ కమిషనర్ సింగరేణి అధికార యంత్రాంగానికి ఎన్టిపిసి అధికారులకు ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులకు పాత్రికేయ మిత్రులకు ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా విలేకరులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సమ్మక్క సారలమ్మ జాతర ట్రస్ట్ కమిటీ జనరల్ సెక్రెటరీ బంగారు రాజయ్య, కోమల మోహన్ రెడ్డి,జక్కబోయిన కనకయ్య, పూజా కమిటీ అధ్యక్షులు ముక్క రాజయ్య, సభ్యులు ముదారి నగేష్ గరిగే సంతోష్ ముదారి చంద్రయ్య బంగారి చిన రాజయ్య గుంట కొమురయ్య డి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీసు లో పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లి యోజన కార్యక్రమం

వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్/నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో పోస్టల్ ఇన్స్పెక్టర్ రమేష్ మోది ప్రభుత్వం ప్రవేశ పెట్టిన “పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన” పోస్టర్ ఆవిష్కరించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించడానికి, సహజ వనరుల క్షీణతను నివారించడానికి, సౌర విద్యుత్ వినియోగాన్ని విస్తరించి సామాన్య ప్రజల పై కరెంట్ ఛార్జీల భారం తగ్గించడం కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బీజ్లి యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందనీ తెలపడం జరిగింది. ఈ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా కోటి ఇళ్ళకి నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు.ఇందులో భాగంగా ప్రజలు తమ ఇంటి పై సోలార్ ప్లేట్స్ నీ అమర్చుకోవాల్సి ఉంటుంది. దీనికోసం మోది ప్రభుత్వం దాదాపు గరిష్టంగా 78000/- వరకు సబ్సిడీ ఇవ్వనున్నారు.దీనికి సంబందించిన వివరాల కోసం పోస్టల్ సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తారని,ఆసక్తి కలిగిన వారు వారి వివరాలను తెలియజేయాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ దార్ల రాజేందర్, పోస్టల్ అసిస్టెంట్ రాజన్ , మెయిల్ ఓవర్సర్స్ అశోక్,వీరభద్రయ్య, యంటీఎస్ సురేష్,సంపత్ కుమార్,అనూష,శ్రీకాంత్, క్రిష్ణ కిషోర్,నాగేందర్,రాజేందర్, ప్రశాంత్,తదితర పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609